విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శనివారం 26 అక్టోబరు 2024 8 పేజీలు

సీపీఐ శత వార్షికోత్సవాలు

జయప్రదం చేయండి

గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సీపీఐ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక 17వ డివిజన్ సీపీఐ శాఖ సమావేశం చిన్నిపోతుల వెంకటరావు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ నేడు దేశంలో నరేంద్ర మోదీ నాయకత్వాన ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం భారతదేశ ఆర్థిక పరిస్థితులను కొల్లగొట్టే విధంగా తయారైందన్నారు. మోదీ ఎన్నికల్లో అధికారంలోకి రాకముందు తాను అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజుల్లో ధరలు తగ్గిస్తానని ప్రజలను నమ్మించి ఆచరణలో ఏరు దాటాక తెప్ప తగిలేసిన చందంగా పెట్రోలు, డీజిలు, వంటగ్యాస్ ధరలు ఇప్పటికీ లెక్కలేనన్ని సార్లు పెంచారని మండిపడ్డారు. తద్వారా నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే సమస్త ప్రజానీకం పెరుగుతున్న ధరలను అందుకోలేక నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని బ్యాంకులను లూటీ చేసిన గుజరాత్ పెట్టుబడిదారుల కబంధహస్తాల్లో దేశ ఆర్థిక వ్యవస్థ చిక్కుకుపోయిందని అన్నారు. మరోవైపు లౌకిక సమాజం ధ్వంసం చేసే విధంగా నరేంద్ర మోదీ పాలన కొనసాగుతుందన్నారు. మణిపూర్‌లో ఘోర ఉదంతం, గుజరాత్, యూపీ, మధ్యప్రదేశ్‌లో మైనారిటీల పైన, దళితులపైన జరుగుతున్న దాడులు భారతదేశ లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థకే మాయని మచ్చలా ఉందని అన్నారు. సనాతన ధర్మం పేరుతో దేశాన్ని తిరోగమనం వైపు నడిపిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్‌ఎస్‌ఎస్, బజరంగ్ దళ్, సంఘ్ పరివార్ శక్తుల ఆగడాలు మిగతా 2 లో

వేతన బకాయిలు చెల్లించి..

కార్మికులను ఆదుకోవాలి

యూనియన్ గౌరవాధ్యక్షుడు సీహెచ్ కోటేశ్వరరావు వినతి

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం: ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం కొండపల్లి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులకు బకాయి పడ్డ ఐదు నెలల వేతనాలను తక్షణమే చెల్లించి ఆ కార్మికులను ఆర్థిక ఇబ్బందుల నుండి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) గౌరవ అధ్యక్షులు సీహెచ్ కోటేశ్వరరావు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ బీపీ. శ్రీనివాసరావును కలిసి విజ్ఞప్తి చేశారు. గత సెప్టెంబరు 10వ తేదీన వరద ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుడు చదల శ్రీను పాము కాటుకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో ఇప్పటివరకు చికిత్స పొందుతున్న ఆయనకు వైద్య సదుపాయాలు సక్రమంగా జరిగేందుకు తగిన చర్యలు చేపట్టాలని కోరారు. మున్సిపల్ కార్మికులు అందరికీ రక్షణ సౌకర్యాలు విధిగా కల్పించాలని కార్మికులకు యూనిఫాం తప్పనిసరిగా ఇవ్వాలని వ్రాతపూర్వకంగా వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ స్పందిస్తూ కార్మికుల నాలుగు నెలల వేతనాలను నవంబర్ మొదటి వారంలో తప్పనిసరిగా చెల్లిస్తామని, చదల శ్రీనుకు తగిన అన్ని చర్యలకు సహాయ సహకారాలు అందిస్తామని, రక్షణ సౌకర్యాలు యూనిఫారంలు అందిస్తామని హామీ ఇచ్చారు. కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు టి.సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి టి. నరసింహారావు, ఉపాధ్యక్షులు నిమ్మగడ్డ జోజి, మానుపాటి గోపి, సహాయ కార్యదర్శి జి మధుసూదన్ రావు వేముల తిరుపతిరావు పాల్గొన్నారు.

సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు

చర్యలు చేపట్టాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. నగరంలోని స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు హాలులో నవంబర్ 20వ తేదీన జరుగనున్న సాగునీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికల ప్రక్రియ నిర్వహణపై రెవెన్యూ నీటిపారుదల శాఖ అధికారులకు నిర్వహించిన శిక్షణ తరగతుల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాదేశిక నియోజకవర్గం ఆధారంగా ఓటర్ల జాబితా తయారు చేయడం, సజావుగా ఎన్నికల నిర్వహణ చేపట్టడం విషయంలో ఆయా శాఖల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. డివిజన్ స్థాయిలో కూడా శిక్షణా తరగతులు నిర్వహిస్తామన్నారు. 18 సంవత్సరాలు నిండి పట్టాదారు భూపత్రాలు కలిగిన రైతులను గుర్తించి ఓటరు జాబితాను రెవెన్యూ సిబ్బంది మిగతా 2 లో

అధిక అదాయ కల్పనకే మెప్మా అర్బన్ మార్కెట్ : కమిషనర్ 4లో

మహిళలు హస్త కళలను ఆసక్తిగా నేర్చుకోవాలి: కలెక్టర్ 8లో

పేదలు, కష్టజీవుల సమస్యలపై

పోరాడేది కమ్యూనిస్టులే

పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతీ వరప్రసాద్

విశాలాంధ్ర - వినుకొండ : భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం జరిగి నూరవ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా శత వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ అన్నారు. పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలో శివయ్య డివిజన్ తండ్రి సన్నిధి చర్చి వద్ద శుక్రవారం షేక్ మస్తాన్ అధ్యక్షతన మిగతా 2 లో

లెనిన్ సెంటర్‌లో..

దుకాణాల కూల్చివేత

- మామూళ్ల పెంచుకునేందుకు చిరు వ్యాపారుల ఉపాధి తొలగింపు దుర్మార్గం
- సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: చిరు వ్యాపారులు, కొనుగోలుదారుల సందడితో నిత్యం రద్దీగా ఉండే లెనిన్ సెంటర్‌లో శుక్రవారం పోలీసుల బందోబస్తుతో నగర పాలక సంస్థ అధికారులు, రోడ్డుప్రక్కన ఉన్న దుకాణాలను జేసీబీలతో తొలగించారు. ఎలాంటీ నోటీసులు ఇవ్వకుండా తెల్లవారే సరికి తమ కొట్లు కూలిపోవటంతో బాధితులు లబోదిబోమంటున్నారు. సమాచారం తెలుసుకున్న సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెడ్డు వెంకటేశ్వరరావు, సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు సంఘటనా స్థలానికి చేరుకుని అక్కడ పరిస్థితిని పరిశీలించారు. బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జి.కోటేశ్వరరావు స్థానిక వ్యాపారులతో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ వీధివిక్రయదాల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెపుతున్న దానికి విరుద్ధంగా విజయవాడ నగర పాలక సంస్థ అధికారులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల బుడమేరు వరదలతో చిరువ్యాపారులు ఆస్తులు కోల్పోయి ఇబ్బందులు పడుతున్న వారిని ఆదుకోకుండా ఉన్న ఉపాధిని తొలగించటం దుర్మార్గం అన్నారు. కేంద్రం మెప్మా ద్వారా చిరువ్యాపారులకు రుణాలు మంజూరు చేసి వారి వ్యాపారాలను ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపడుతున్నారు. కాసుల కోసమే ఉన్న కార్పోరేటర్ల ఒత్తిడితో నగర పాలక సంస్థ కమీషనర్, అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు స్వయం ఉపాధితో బతుకుతున్న వారిని భయభ్రాంతులకు మిగతా 2 లో

మొదటి పేజీ తరువాయి

సీపీఐ వార్షికోత్సవాలు జయప్రదం చేయండి

పెచ్చుమీరుతున్నాయని అన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ రహస్య ఎజెండాని ముందుకు తీసుకెళ్తూ దేశంలో మతాల మధ్య మంటలు రేపుతుందన్నారు. రాష్ట్రంలో బాబు, పవన్, జగన్ ముగ్గురు బీజేపీ తొత్తులు గానే వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సీపీఐ వంద సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో కార్మికుల కోసం, కర్షకుల కోసం, విద్యార్థి, యువజనులు, మహిళ హక్కుల సాధన కోసం విరోచితమైన పోరాటాలు కొనసాగించిందని గుర్తుచేశారు. అలాంటి ఉజ్వల చరిత్ర కలిగిన సీపీఐ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గుంటూరు నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ నగర సమగ్ర అభివృద్ధి కోసం భారత కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలు నిర్వహించి విజయం సాధించిందని, భవిష్యత్తులో కూడా గుంటూరు నగర సమగ్రాభివృద్ధి కోసం పార్టీ వ్యవస్థాపక దినోత్సవ స్ఫూర్తితో ముందుకు సాగుదామని అన్నారు. తొలుత 17వ డివిజన్ సీపీఐ శాఖ కార్యదర్శి చిన్నిపోతుల విజయకుమార్ వక్తలకు స్వాగతం పలికారు. ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు ఆకిటి అరుణ్ కుమార్, జి.సురేష్ బాబు, రావుల అంజిబాబు, నూతలపాటి చిన్న పాల్గొన్నారు.

సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టాలి

తయారు చేస్తారని, నీటి పారుదల శాఖ అధికారులు ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తారని తెలిపారు. ఏ రైతు అయిన రెండు ప్రాదేశిక నియోజకవర్గల్లో ఓటు హక్కు కలిగి ఉంటే వారి అభీష్టం మేరకు ఏదో ఒక ప్రాంతంలో ఓటును నికరం చేసుకోవాలని అన్నారు. ఈ విషయంలో రెవెన్యూ అధికారులు జాగ్రత్త వహించాలన్నారు. ఏకగ్రీవ ఎన్నిక, చేతులెత్తి ఎన్నుకోవడం, రహస్య ఓటింగ్ వంటి మూడు ప్రక్రియల ద్వారా రైతులు అభ్యర్థులను ఎన్నుకుంటారని, ఈ నిబంధనలు పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై నీటి పారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కొడాలి బాబు, ఓటర్ల జాబితా తయారీపై ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి అధికారులకు అవగాహన కల్పించారు. ఈ ఎన్నికలకు కలెక్టర్ జిల్లా ఎన్నికల అథారిటీ, జాయింట్ కలెక్టర్ అదనపు జిల్లా ఎన్నికల అథారిటీగా వ్యవహరిస్తారని, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు రెవెన్యూ డివిజన్లకు ఆర్డీఓలు, డిప్యూటీ జిల్లా ఎన్నికల అథారిటీగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ కె. చంద్రశేఖర రావు, మచిలీపట్నం ఆర్డీఓ కె. స్వాతి, డ్రైనేజీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపీనాథ్, తహసీల్దారులు, ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లెనిన్ సెంటర్‌లో.. దుకాణాల కూల్చివేత

గురి చేస్తున్నారని తెలిపారు. పండుగ సీజన్‌లో నెలవారి మామూళ్ళ సరిపోతే కమీషన్‌లు పెంచుకునేందుకు చిరువ్యాపారస్తుల షాపులను తొలగించి ఒత్తిడి పెంచేందుకు కుట్ర చేస్తున్నట్లు విమర్శించారు. ఎక్కడ ఉన్న వారు అక్కడే వ్యాపారం చేసుకునే విధంగా కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంగా చిరువ్యాపారుల పక్షాన సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెడ్డు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నగరంలోని 64 డివిజన్‌లలో మున్సిపల్ అధికారులు వీధివిక్ర%యి%దారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. 10ఏళ్లుగా నగర పాలక సంస్థ, పోలీసులు, టౌన్ ప్లానింగ్, పబ్లిక్ హెల్త్ శాఖలకు చెందిన అధికారులు చిరువ్యాపారులపై అరాచకాలు చేస్తున్నారని మండిపడ్డారు. టౌన్ వెండిరగ్ కమిటీ ఛైర్మన్ ఉన్న మున్సిపల్ కమిషనర్ వీధివిక్రయదారులకు ఉన్న చట్టాలను అమలు చేయటంగా ఉల్లంఘిస్తున్నట్లు చెప్పారు. వీధివిక్రయదారులను తొలగించాలంటే ముందస్తు నోటీసులు ఇవ్వాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కల్పించాలని చట్టంలో ఉందని, రాజకీయ నాయకుల అండతో చిరువ్యాపారులపై దౌర్జన్యాలు చేస్తూ చట్టాన్ని అభాసుపాలు చేస్తున్నారని చెప్పారు. గతంలో విశాఖపట్నంలో ఇలాంటి సంఘటన జరిగినప్పుడు అప్పటి విశాఖ కమీషనర్‌కి మూడేళ్లు జైలు శిక్షపడిరదని గుర్తు చేశారు. రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ శాఖ డైరెక్టర్‌గా ఉన్న హరినారాయణకి వీధివిక్రయదారుల చట్టాల గురించి తెలుసని చెప్పారు. వీధివిక్రయదారులకు ఉన్న చట్టాలను సక్రమంగా అమలు చేయకపోతే తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు కేఆర్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు, బుద్దె రాజా, ఎస్‌వీఎన్ చలం , ఏఐవైఎఫ్ నాయకులు లంకా గోవిందరాజులు, కంచర్ల భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : వైద్య సేవలు నిమిత్తం ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని ఎంపిడిఓ పేరమీన శీతారామయ్య అన్నారు. మండలంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, వెలుగు కార్యాలయం, సచివాలయాన్ని ఎంపీడీవో శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం, వెలుగు కార్యాలయం, సచివాలయాలకు సంబంధించిన పలు రికార్డులను ఆయన తనిఖీ చేశారు.

28న జరిగే అగ్రిగోల్డ్ బాధితుల మహా విజ్ఞాపన దీక్షను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: అగ్రిగోల్డ బాధితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 28వ తేదిన విజయవాడ ధర్నా చౌక్ వద్ద అగ్రిగోల్డ్ బాధితుల మహా విజ్ఞాపన దీక్షను విజయవంతం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కె మంత్రునాయక్ కోరారు. శుక్రవారం సీపీఐ కార్యాలయంలో సీపీఐ ఇన్‌ఛార్జి కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ, పార్టీ నాయకులు, అగ్రిగోల్డ్ అసోసియేషన్ సభ్యులతో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ముప్పాళ్ల నాగేశ్వరరావు పిలుపు మేరకు నిర్వహిస్తున్న

కార్యక్రమంలో అగ్రిగోల్ బాధితులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గత వైసీపీ ప్రభుత్వం బాధితుల నిమిత్తం రూ.906 కోట్లు ఇచ్చి మ.మా. అనిపించిందని, అగ్రిగోల్డ్ బాధితుల్లో మరణించిన వారి కుటుంబానికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇస్తానని, వారంలో రూ.20వేల లోపు డిపాజిట్‌దారులకు, ఆరు నెలల్లో అందరి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తానని జగన్ హామీ మరిచిపోయారని గుర్తు చేశారు. సీపీఐ ఇన్‌ఛార్జి ఏరియా కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ మాట్లాడుతూ 10లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులకు సంబంధించిన సమస్యను ఆస్తులు అమ్మి పరిష్కరిస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో పెట్టిందన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తుల పరిరక్షణకి, కోర్టులో ఉన్న కేసు పరిష్కారానికి, ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఉన్న బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ నెల 28వతేదీ విజయవాడలో జరిగే అగ్రిగోల్డ్ బాధితుల మహా విజ్ఞాపన దీక్షకు జిల్లాలోని ప్రాంతాల నుంచి బాధితులు హాజరుకోరారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బి హనుమంతరావు, సభ్యులు బి మోహనమురళి, టి సుధాకర్, ఎన్ కోటేశ్వరరావు, సీపీఐ నాయకులు భగత్‌సింగ్, తన్నీరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

'కార్యకర్తల ప్రతి కష్టంలో తోడుగా నిలుస్తున్నాం: అప్పిరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కార్యకర్తలకు అన్ని విధాలుగా అండదండలు అందించడంతో పాటు వారి ప్రతి కష్టంలో తోడుగా నిలుస్తున్నట్లు ఎమ్మెల్సీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి తెలిపారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి తమ అధినేత వైఎస్ జగన్ ఎలాగైతే కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారో...తాము కూడా ఆయన అడు గుజాడల్లో నడుస్తూ...దాన్నే తమ ప్రధాన అజెండాగా మార్చుకున్నట్లు చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గుంటూరు పర్యటనలో ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయ పడిన వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ బి.మహేష్‌చంద్ర వైద్యానికి అయిన ఖర్చు మొత్తాన్ని అప్పిరెడ్డి తానే స్వయంగా భరించారు. చికిత్స అనంతరం గుంటూరు ఆదిత్య నగర్ లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న మహేష్ చంద్రను శుక్రవారం సాయంత్రం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, కార్పొరేటర్లు మల్ల వరపు రవిరాజు(అగ్గిపెట్టె రాజు)అంబేద్కర్, వంశీ, నూనె ఉమా మహేశ్వరరెడ్డి, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

యువజన సంబరం... ఉప్పొంగిన ఉత్సాహం

విశాలాంధ్ర-మంగళగిరి : యువత విద్యలో మాత్రమే కాదు కళా రంగంలోనూ తమకు ప్రావీణ్యం ఉందని నిరూపించేందుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా నిలిచింది. యువ దినోత్సవంలో భాగంగా రెండవ రోజు ఉత్సాహంగా ఉల్లాసంగా విద్యార్థుల ప్రదర్శనలు సాగాయి. అబ్బురపరిచే దాన్సులతో, విన్యాసాలతో మరోసారి విద్యార్థులు కళాకారులుగా మారారు. స్కిట్ మైము ప్రదర్శనలు విద్యార్థులు ఎంతో కష్టపడి చేశారు. విచిత్ర వేషధారణలతో, ఆకట్టుకునే విన్యాసాలతో గత కాలాన్ని గుర్తుచేసే సాంప్రదాయ పద్ధతిలో స్కిట్‌లు చేశారు. మ్యూజిక్ విభాగంలో క్లాసికల్ వోకల్ సోలో(హిందుస్తానీ, కర్ణాటక), లైట్ ఒకల్ సోలో, గ్రూప్ సాంగ్స్, డిబేట్, క్విజ్ పోటీలు, ఫైనాన్స్ విభాగంలో కొల్లేజ్, క్లే మోడలింగ్, ఇన్స్టాలేషన్, మెహందీ పోటీలలో మంచి ప్రదర్శనలు చేశారు. యువజన ఉత్సవాల నిర్వహణను కోఆర్డినేటర్ ఆచార్య ఎస్.మురళి మోహన్, అడిషనల్ కోఆర్డినేటర్ ఆచార్య పి.జాన్సన్ పర్యవేక్షించారు.

ఎమ్మెల్సీగా ఆలపాటిని గెలిపించాలి

విశాలాంధ్ర-తెనాలి : రాబోయే యం.ఎల్.సి. ఎన్నికల్లో అత్యంత మెజారిటీతో మాజీమంత్రి, మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ప్రముఖులు, ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శుక్రవారం తెనాలి ఎన్.వి.ఆర్. కన్వెన్షన్ హాలులో జరిగిన సభలో జైజై నినాదాలతో ప్రకటించారు. సభ ప్రారంభానికి ముందు యన్.టి.ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎన్.రామారావు నెలకొల్పిన తెలుగుదేశం పార్టీలో ప్రారంభం నుండి నేటి వరకు రాజేంద్రప్రసాద్ పార్టీ బలోపేతానికి నిర్విరామ కృషి చేశారని ఆయనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యం.ఎల్.సి. అభ్యర్థిగా నియమించడం హర్షణీయమని ప్రజలు జెజెలు పలికారు. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సేవకే తాను అంకితమయ్యానని జీవితాంతం ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు.

CHANGE OF NAME

I, GEETA DEVI SALESHA (Old Name), W/o. PRAKASH CHAND, Resident of Door No. 22-8-55, Walcotdadalane, Lalapet, Guntur - 522003, Guntur District, Andhra Pradesh. I have changed my name as GEETHA DEVI (New Name) W/o. PRAKASH CHAND. Hereafter my name is known as GEETHA DEVI (New Name) W/o. PRAKASH CHAND.

పేదల సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే

(మొదటి పేజీ తరువాయి) జరిగిన శాఖా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ డిసెంబర్ 26 నాటికి పార్టీ ఆవిర్భవించి నూరు సంవ త్సరాలు అవుతున్న సందర్భంగా జిల్లాలోని అన్ని పార్టీ శాఖలలో అరుణ పతాకాలు ఆవిష్కరించి సభలు సమావేశాలు నిర్వహించాలని అన్నారు. దేశంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సీపీఐ పోరాటాలు చేసిందన్నారు. సాంఘిక దురాచారాలను అరికడుతూ అసమానతలు తొల గించుటకు సమాజంలో పేద బలహీన వర్గాల ప్రజలకు సమాన హక్కు కల్పించాలని రైతాంగంపై సాగిస్తున్న దౌర్జన్యాలను అరికట్టి కార్మికులు కష్టజీవులకు శ్రమకు తగ్గ ఫలితం సాధించుటకు పోరాటాలు చేసిందన్నారు. సాయుధ పోరాటంలో గ్రామీణ రైతాంగాన్ని ఐక్యం చేసి రజాకార సైన్యా నికి సైతం ఎదురొడ్డి పోరాడిందని రైతాంగాన్ని ఐక్యం చేసి 10 లక్షల ఎకరాల భూములను పంచిన చరిత్ర సీపీఐ దన్నారు. కేంద్రంలో పరి పాలన సాగిస్తున్న ప్రభుత్వం రాజ్యాంగాన్ని ప్రజా స్వామ్యాన్ని వారి చేతుల్లోకి తీసుకొని నిరంకుశంగా పాలన సాగిస్తోందన్నారు. దాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత మనపై ఉందని, దేశం భిన్నత్వంలో ఏకత్వంగా బహుళ మతాలు కులాలు అన్నదమ్ముల వలె కలిసి శాంతియుతంగా జీవిస్తున్న మన మధ్య విభేదాలు కలిగించే ప్రయత్నాలు అడ్డుకోవాలని ఆయన అన్నారు. కేంద్రంలో ప్రజాస్వామ్య లౌకిక ప్రభుత్వాన్ని స్థాపించుటకు సీపీఐ నిరంతరం శ్రమి స్తోందన్నారు. జిల్లాలో పార్టీ ఇచ్చిన పిలుపుతో పాల్గొంటూ, అనేక సమస్యలను పరిష్కరించు కొంటూ ఎర్రజెండా నీడలో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, పట్టణ కార్య దర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూ నియోజక వర్గంలో ప్రజల సమస్యలు పరిష్కారం కోసం సీపీఐ అనేక పోరాటాలు చేసిందన్నారు. వేలాది మందికి భూములు పంపిణీ, ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిన చరిత్ర సీపీఐదన్నారు. నియోజకవర్గంలో పార్టీ ఇచ్చిన పిలుపులో శ్రమజీవులు పాల్గొని సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు సాగాల న్నారు. ప్రజల సమస్యలను నిరంతరం అధ్య యనం చేస్తూ ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ సీపీఐ నాయకత్వం ముందుకు సాగుతుందని, ఆజాద్ నగర్ కాలనీ ఇళ్లపట్టాలు మంచినీళ్లు కరెంటు తదితర సమస్యలను పరిష్కారం చేసు కొనవలసి ఉందని, ఎర్రజెండా మన నియోజక వర్గంలో జరిపే పోరాటాలకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని వారు విజ్ఞప్తి చేశారు.

అనంతరం సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు షేక్ మస్తాన్ శాఖ కార్యదర్శిగా రామయ్య, వరదరాజులు సహాయ కార్యదర్శులుగా ఎన్నుకున్నారు. ఈ సమా వేశంలో సీపీఐ నాయకులు పిస్సబోయిన వెంకటే శ్వర్లు, మల్లికార్జున, షేక్ మస్తాన్, మంగమ్మ, ప్రశాంతి, పేరమ్మ, లక్ష్మీ, రామయ్య, వరదరాజులు, భాస్కరు, ఆనంద్, నరసింహారావు తదితరులు శాఖ సభ్యులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, లాం గ్రామం, డోరు నెం.9-28/3రు కాపురస్తులు కుర్రా సుబ్బారావు గారి కుమారుడు కుర్రా ప్రభాకరరావు (సెల్: 9441820614) గారి నంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది.

నా క్లయింటు పేరిట గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, లాం గ్రామ డి.నెం.182రు నందలి య. 0-50 సెంట్లు భూమి కలదు. సదరాస్తి నా క్లయింటు పేరిటకు దఖలు దస్తావేజు నెం.1636/2002రుగా తాడికొండ సబ్ రిజిస్ట్రారు ఆఫీసునందు రిజిస్టరు కాబడినది. ది.15-10-2024న నా క్లయింటు తాడికొండ సబ్ రిజిస్ట్రారు ఆఫీసుకు బైకుపై వెళ్ళి తిరిగి ఇంటికి వచ్చి చూసుకొనగా బైకు ముందు కవరులో పెట్టిన పైన పేర్కొన్న దస్తావేజు నెం.1636/2002రు కనబడలేదు. సదరు దస్తావేజు కోసం నా క్లయింటు ఆ ప్రాంతమంతయూ వెతికినను ఒరిజినల్ దస్తావేజు కనపడలేదు. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల నాకు గానీ, నా క్లయింటునకు గానీ అందజేసిన యెడల తగిన పారితోషికము ఇవ్వబడును. అలాగే సదరాస్తి విషయమై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న యెడల నాకు గానీ నా క్లయింటునకు గానీ తెలియజేయగలరు.

సయ్యద్ ఆసిఫ్ అలీ, అడ్వకేట్
కొబాల్ట్‌పేట, గుంటూరు. 93941 55522

ఏపీఎస్పీ బెటాలియన్‌లో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-మంగళగిరి: ఏపీఎస్పీ ఆరవ బెటాలియన్‌లో పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏపీఎస్పీ ఏడీజీ సిహెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ రక్తదానం ఎందుకు చేయాలి, ఆవశ్యకత తెలియజేశారు. అనంతరం సిహెచ్ శ్రీకాంత్‌తో పాటు 100 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీ బెటాలియన్స్ డీఐజీ బి.రాజకుమారి, బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ డి.ఆశీర్వాదం, బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి నుంచి వెళ్లిపోయిన ఆటో డ్రైవర్

విశాలాంధ్ర-దాచేపల్లి : స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్, 20 ఏళ్ళ యువకుడు మందా రమేష్ ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఐదు రోజుల కితం వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెతికినప్పటికీ కనిపించలేదు. దాంతో తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు శుక్రవారం ఎస్సై సౌందర్ రాజన్ చెప్పారు.

రాష్ట్ర కబడ్డీ జట్టుకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-దాచేపల్లి : ఆదర్శ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి రత్న కార్తీక్ రాష్ట్ర స్థాయి కబడ్డీ జట్టుకు ఎంపిక య్యాడు. తాజాగా బాపట్లలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) అండర్ 14 కబడ్డీ పోటీల్లో పాల్గొని రాణించాడు. అందులో విజేతగా నిలిచిన క్రీడాకారుడు రత్న కార్తీక్ ఉమ్మడి గుంటూరు జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపికయ్యాడు. త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లనున్నాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం ప్రిన్సిపాల్ రవికుమార్, పీడీ బాలాజీ నాయక్ తదితరులు ఆ విద్యార్థిని అభినందించారు.

ఎర్రబారిన మినుము, పెసర

విశాలాంధ్ర-తాడికొండ : ఈ ఏడాది రబీ సీజన్ ప్రారంభమైంది. వాణిజ్య పంటలను సాగు చేసేం దుకు రైతులు సిద్ధపడ్డారు. అరకొర పంటలను వేశారు. అయితే నిత్యం కురుస్తున్న వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా మినుము, పెసర పంటలు వర్షాల దాటికి ఎర్రబారాయి. కొన్నిచోట్ల పంట ఉరకెత్తింది. మెరక పొలాల్లో సైతం ఈ దృశ్యాలు కనబడుతున్నాయి. ఉన్న పంటను దున్నివేసి తిరిగి పంటలను వేసేందుకు రైతన్న సిద్ధపడుతున్నాడు.

పశు గణన పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర, తెనాలి : 21వ అఖిల భారత పశు గణన గోడ పత్రికను తెనాలి సబ్‌కలెక్టర్ వి.సంజనా సింహ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశుగణన గురించి, అభివృద్ధి పసులను గురించి వివరించారు. సంచాలకులు, డైరెక్టర్లు అందరూ విస్తృత పరచాలని ఈ పత్రిక అందరికి అందజేసేవిధంగా కృషి చేయాలని చెప్పారు. నేటి నుండి ఈ నెల 28-02-2025వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని అందరూ ఆ కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. పెదరావూరు ఉపసంచాలకులు డా.వై.పద్మావతి, సహాయ సంచాలకులు డా.బి.నాగిరెడ్డి, డా.సిహెచ్. రమేష్, విషయ సేకరణదారు బొంతా నారాయణలకు సబ్ కలెక్టర్ కిట్లు అందజేశారు.

క్రీడారంగానికి పారిశ్రామికవేత్తల తోడ్పాటు అవసరం

విశాలాంధ్ర-మంగళగిరి : క్రీడారంగం అభివృద్ధికి పారిశ్రామికవేత్తల తోడ్పాటు అవసరమని, ఆ దిశగా ఏపీఐఐసీ కూడా సహకరించాలని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు కోరారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో ఛైర్మన్ మంతెన రామరాజును శాప్ ఛైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ క్రీడారంగం అభివృద్ధిలో పరిశ్రమలు, కార్పొరేట్ కంపెనీల పాత్ర కీలకమని, పారిశ్రామిక వేత్తలు కూడా ఆర్థికంగా తోడ్పాటునం దిస్తే క్రీడా రంగంలో సత్ఫలితాలను సాధించవచ్చన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా క్రీడల పట్ల చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయమని వివరించారు. దానిలో భాగంగా ఏపీఐఐసీ ఛైర్మన్‌గా తమరు కూడా పారిశ్రామికవేత్తలు క్రీడారంగాన్ని ప్రోత్సాహించేలా ప్రభావితం చేయాలని కోరారు. దీనిపై మంతెన రామరాజు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడారంగంలో పీపీపీ విధానాన్ని అమలు చేయడం ఒక బృహత్తర కార్యక్రమమన్నారు. క్రీడారంగం అభివృద్ధికి ఏపీఐఐసీ నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, తనవంతు కృషి చేస్తానని రామరాజు బదులిచ్చారు.

3న వక్ఫ్ పరిరక్షణ మహాసభ

విశాలాంధ్ర-మంగళగిరి : వక్ఫ్ పరిరక్షణ మహాసభను జయప్రదం చేయాలని వక్ఫ్ పరిరక్షణ మహాసభ కన్వీనర్ సయ్యద్ లుఖ్మాన్ ఫార్హలీత్ పిలుపు నిచ్చారు. శుక్రవారం మంగళగిరి పట్టణంలోని ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ గత కొన్ని నెలల క్రితం కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టం 2013లో సవరణలు చేయడానికి నిర్ణయించుకుందని దాని ఫలితంగా అనేక మార్పులు చేర్పులు ముందుకు వచ్చాయ న్నారు. వక్ఫ్ బోర్డు సీఈఓ ముస్లింలు అయి ఉండాలనే షరతు ఉంది దీన్ని రద్దు చేసి ప్రభుత్వాలు ఒక ముస్లిమేతర అధికారిని సీఈఓగా నియమించుకునే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వక్ఫ్ పరిరక్షణ మన బాధ్యత అన్నారు. వక్ఫ్ పరిరక్షణ మహా సభను నవంబర్ మూడో తేదీన ఆదివారం సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 9.30 గంటల వరకు విజయవాడలోని కుమ్మరపాలెం ఈద్గా మైదానంలో జమాఅతే ఇస్లా మీ హింద్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో వక్ఫ్ పరిరక్షణ(తహఫ్ఫుజ్ ఎ అవ్ కాఫ్) పేరుతో జరగబోయే ఈ భారీ మహాసభను విజయ వంతం చేసి జాతీయ, సమాజ సమస్యలను పరిష్కరించ డంలో మీ వంతు పాత్ర పోషించాలని ఆవాత్ ముస్లిం సమా జానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీమ్, మంగళగిరి వక్ఫ్ పరిరక్షణ మహాసభ కన్వీనర్ ముహమ్మద్ యూసుఫ్, మంగళగిరి పట్టణ అధ్యక్షులు అబ్దుర్రషీద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

విశాలాంధ్ర - వినుకొండ : రాష్ట్ర ఆరోగ్య మిత్రుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మాచర్ల బుజ్జి, కాకాని అప్పారావు ఆధ్వ ర్యంలో ఎమ్మెల్యే జీవీకి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలోని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న వైద్యమిత్రాలు ఈనెల 29వ తేదీ నుంచి నిరవధిక సమస్య చేయాలని రాష్ట్ర యూనియన్ నిర్ణయించారు. దాన్లో భాగంగా శుక్రవారం ఆయనకు పార్టీ కార్యాలయంలో డిమాండ్లతో కూడిన వినతి పత్రం వినుకొండలోని అన్ని ప్రైవేటు గవర్నమెంట్ హాస్పటల్ మిత్రాలు కలిసి అందజేశారు. ఎమ్మెల్యే జీవి స్పందిస్తూ మీ డిమాండ్లు ఆరోగ్యమంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీకు న్యాయం జరిగే విధంగాకృషి చేస్తానని హామీ ఇచ్చారు. మా డిమాండ్లు సమాన పనికి సమాన వేతనం, కేడర్ ఉద్యోగ భద్రత, ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టే ఆరోగ్య బీమా పాలసీలు వైద్యమిత్రాలకు ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శి మాచర్ల బుజ్జి, కాకాని అప్పారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి సింగంశెట్టి వెంకటేశ్వర్లు, నాగలక్ష్మి, మహేశ్వరి, హనుమంతరావు, హరిబాబు, నాయక్ పాల్గొన్నారు.

27న జీ తెలుగులో డబుల్‌ఇస్మార్ట్

విశాలాంధ్ర/గుంటూరు : జీ తెలుగు ఈ వారం మరో కొత్త సినిమాతో వచ్చేస్తోంది.ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, కావ్య థాపర్ జంటగా నటించిన మాస్‌ఎంటర్టైనర్ 'డబుల్ ఇస్మార్ట్' సినిమాను ఈ వారం వరల్డ్ టెలివిజన్‌ప్రీమియర్‌గా అందిస్తోందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. అద్భుతమైన కథ, కథనంతో పాటు పూరీ జగన్నాథ్ డైరెక్షన్, రామ్ నట విశ్వరూపంతో డబుల్ ఇస్మార్ట్,ఈ నెల 27న సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు. పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా కథ అంతర్జాతీయ మాఫియా డాన్ బిగ్ బుల్ (సంజయ్ దత్) చుట్టూ తిరుగుతుందన్నారు. అతని జ్ఞాపకశక్తిని మరొకరి మెదడుకు బదిలీ చేయడం వల్ల అతను అమరుడవుతాడని ఒక శాస్త్రవేత్త సూచించడంతో అందుకు సరిపోయే వ్యక్తి కోసం అన్వేషణ మొదలవుతుందన్నారు. ఆ అన్వేషణలో హైదరాబాద్ లోని శంకర్ (రామ్ పోతినేని)సరైన వ్యక్తిగా గుర్తించడంతో బిగ్ బుల్ మెమరీ ట్రాన్స్ ఫర్ జరుగుతుందన్నారు.ఆ తర్వాత ఏం జరుగుతుందనే విషయం తెలియాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే డబుల్ ఇస్మార్ట్ సినిమా చూడాల్సిందే అన్నారు. రామ్ పోతినేని, కావ్య థాపర్ జంటగా నటించిన ఈ సినిమాలో సంజయ్ దత్, గెటప్ శ్రీను, అలీ, షాయాజీ షిండే, ఝాన్సీ వంటి నటులు కీలక పాత్రలు పోషించారన్నారు. యాక్షన్, కామెడీ, థ్రిల్లింగ్ కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ మాస్‌ఎంటర్టైనర్ని జీ తెలుగు వేదికగా ఈ నెల 27న మీరు తప్పకుండా చూడాలన్నారు.

సౌత్ జోన్ బాస్కెట్‌బాల్ పోటీలకు గన్నేపల్లి చిన్న బాబు

విశాలాంధ్ర-ఈపూరు : ప్రతిభ అనేది ఏ ఒక్కరి సొత్తు కాదు... ప్రతిభను నిరూపించుకునేందుకు అవకాశాలు రావాలి... వేదికలు కావాలి... అంతకు మించి మంచి ప్రోత్సాహం ఉండాలి... గ్రామీణస్థాయిలో విశేష ప్రతిభ ఉన్న క్రీడాకారులు ఎందరో ఉన్నారు... వారందరినీ ప్రోత్సహించేందుకు మండ లంలోని ముప్పాళ్ళ గ్రామంలో ధనలక్ష్మి వ్యాయామ కళాశాల నిర్ణయించింది. గ్రామీణస్థాయిలో క్రీడల పట్ల ఆసక్తి ఉన్న యువతను గుర్తించి స్నేహభావం పెంపొందించేందుకు కృషి చేస్తున్నది. పల్లెల నుంచి జిల్లాస్థాయికి క్రీడా ప్రతి భను ప్రోత్సహించడమే కాకుండా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకా రులను రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎంపిక చేసి సత్తా చాటుకునే అవకాశాన్ని కల్పి స్తున్నది. రోజు రోజుకు పెరు గుతున్న పోటీ ప్రపంచంలో యాంత్రిక జీవనం వైపు పరిగెడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో దైనందిన జీవితంలో క్రీడతో మాన సిక ఒత్తిడికి దూరం కావచ్చునని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాలలో ఎంపీఈడి ద్వితీయ సంవత్సరం విద్యను అభ్యసి స్తున్న గన్నేపల్లి చినబాబు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో యూనివ ర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్ కామర్స్ అండ్ లా తరపున జరిగిన సౌత్ జోన్ బాస్కెట్‌బాల్ పోటీలలో పాల్గొని ఎంపికయ్యాడన్నారు. ఈ నెలలో బెంగుళూరులోని క్రిస్ట్ యూనివర్సిటీలో జరిగే అంతర్ విశ్వవిద్యాలయ సౌత్ జోన్ బాస్కెట్‌బాల్ పోటీలకు నాగార్జున విశ్వవిద్యాలయం తరుపున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి ఉన్న ఊరికి, జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. అనంతరం సౌత్ జోన్ బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థి గన్నేపల్లి చిన్న బాబును కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ మేదరమెట్ల రామ శేషగిరిరావు, అధ్యాపకులు ఆర్.బలరాం నాయక్, ఎం.దాసు, సిహెచ్ అరవింద్, వంశీ తదితరులు అభినందించారు.

ఓటు నమోదు చేసుకోండి

విశాలాంధ్ర-మంగళగిరి: త్వరలో జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పట్టభద్రులు తమ ఓట్లను నమోదు చేసుకోవాలని స్థానిక టీడీపీ నాయకులు తెలిపారు. శుక్రవారం పెదవడ్లపూడి గ్రామంలో మంత్రి స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ ఆదేశాల మేరకు, ఎమ్మెల్సీ ఓట్లు నమోదు కార్యక్రమం జరిగింది. డిగ్రీ పూర్తై సర్టిఫికెట్లు పొందిన వారందరూ ఎమ్మెల్సీ ఓట్లు నమోదు చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్, సీనియర్ నాయకులు మాదల రమేష్ బాబు, పందిపాటి ఏసుప్రసాద్, కొడవలి ఆనంద్, బొర్రా శ్రీకాంత్, జాలాది సందీప్, ఓంకార్, శరణు విష్ణు, కంచర్ల బుల్లబ్బాయి, కొండూరు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వానికి పట్టభద్రులు అండగా ఉండాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: మంచి పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి పట్టభద్రులు అండగా ఉండాలని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి, టిడిపి నాయకులు కోవెలమూడి రవీంద్ర పిలుపునిచ్చారు. స్థానిక టీజేపీఎస్ కళాశాల కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం పట్టభద్రుల ఓటు నమోదు అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సమాజంలో మార్పు, మనతోనే మొదలు కావాలన్నారు. పట్టభద్రులు విధిగా ఓటు హక్కు కలిగి ఉండాలని, ఆ దిశగా ఓటరుగా నమోదు కావాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు అద్భుతమైన తీర్పుతో గొప్ప విజన్ ఉన్న నాయకున్ని ఎన్నుకున్నారని తెలిపారు. కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ అనిత, కటకం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.పి. నెం. 43 / 2024
బిట్వీన్ :
మంచి బాలకృష్ణ .....పిటీషనర్.
మరియు,
సంకురాత్రి సుబ్బారావు మరియు 18 ఇతరులు ....రెస్పాండెంట్స్.
To,
1) సంకురాత్రి సుబ్బారావు, తండ్రి. చిన్నకోటయ్య,
2) సంకురాత్రి అప్పారావు, తండ్రి. ఏడుకొండలు
3) జవ్వాజి రామారావు, తండ్రి చిన గంగయ్య,
4) అమ్మరబోయిన రామసైదులు,తండ్రి.వెంకట కోటయ్య, 5)జాంగా సైదారావు, తండ్రి.నారాయణ
6) జాంగా గోవిందు, తండ్రి. వీరయ్య
7) అంబటి రామకృష్ణ, తండ్రి. వెంకటేశ్వర్లు
8) ఎగిటి నాగమల్లేశ్వరి, భర్త. ఓబులు
9) కట్టబోయిన నాగమ్మ, భర్త. చంద్రయ్య
10) జాంగా సైదులు, తండ్రి. జానయ్య
11) యలగాల శ్రీరాములు, తండ్రి. కోటయ్య
12) బత్తుల శివ, తండ్రి. వెంకటేశ్వర్లు
13) కుర్రి పోతురాజు, తండ్రి. పేద వెంకయ్య R/o. మొర్జంపాడు, పిడుగురాళ్ల మండలం
14) చాప కుమారి, భర్త. రామ రావు
15) ఆకుల నరసింహారావు, తండ్రి. వెంకటేశ్వర్లు R/o. రెంటచింతల, రెంటచింతల మండలం.
16) యలగాల లక్ష్మి, భర్త. నాగ రాజు
17) చప్పిడి కృష్ణ తండ్రి. రత్తయ్య R/o. మంగళగిరి, మంగళగిరి మండలం.
18) వెంపటి శివశంకర్, తండ్రి. కోటేశ్వరరావు R/o. పిడుగురాళ్ల, పిడుగురాళ్ల మండలం
19) ది ఆఫీషియల్ రిసీవర్, గుంటూరు.
పై రెస్పాండెంట్స్ 1 to 12,14,16 రెసిడెంట్ ఆఫ్ గామాలపాడు, గ్రామం దాచేపల్లి మండలం, పల్నాడు జిల్లా.
పై నెంబర్ I.P.ని పిటీషనర్ 1 to 18 వారల పై పిటీషన్ పరిహార నిమిత్తం దాఖలు చేసివున్నాడు. పైనెంబర్ పిటీషన్‌లో మీకు గల అభ్యంతరమును మీరు స్వయముగా గాని, లేక శ్రీ కోర్టు వారి అన్ని ప్రశ్నలకు బదులు ఇవ్వగల న్యాయవాది ద్వారా గాని,పైకోర్ట్ వారి ఎదుట ది.01.11.2024వ తేదీన ఉ॥గం॥ 10-30ని॥లకు హాజరుకావలెను. లేని యెడల పై పిటీషన్‌ను, మీ పరోక్షమున విచారించ బడునని తెలియజేయటమైనది.
(శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా ది.01.11.2024.
గండ్రకోట శ్రీనివాసరావు
పిటీషనర్ తరుపున న్యాయవాది, మాచర్ల-522426.

ఆదర్శ కవి కలేకూరి ప్రసాద్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దళిత బహుజన సిద్ధాంత హక్కుల కోసం విప్లవ ఉద్యమ నాయకుడిగా ఎదిగి కవులకు, కళాకారులకు ఆదర్శంగా నిలిచిన గొప్ప కవి కలేకూరి ప్రసాద్ అని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ కొనియాడారు. శుక్రవారం స్థానిక అరండల్‌పేటలో ఉన్న కార్యాలయంలో కలేకూరి 53వ జయంతి సభ భీమ్ భారత్ నాయకులు దొడ్డ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలేకూరి ప్రసాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం పాగళ్ళ ప్రకాష్ మాట్లాడుతూ హిందూ మతోన్మాద, సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా పిడికిలి బిగించిన ఉక్కు మనిషి కలేకూరి ప్రసాద్ అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సాధు మాల్యాద్రి, విల్సన్, నల్లపు నీలాంబరం, శిఖ సురేష్, కోటేశ్వరరావు, నరసింహారావు, ముత్తయ్య, జయసుధ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పశు గణనే కాదు.. కుల గణన, జన గణన కూడా జరగాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జన గణనలో భాగంగా భాగంగా కుల గణన చేయాలని సోషల్ యాక్టివిస్ట్ చింతా రాంప్రసాద్, బహుజన మహాసేన రాష్ట్ర అధ్యక్షుడు వర్ధన్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి రాష్ట్రంలో పశు గణన గేదెలు, గొర్రెలు, కుక్కలు, మేకలు, పందులు, కోళ్ళు, పెంపుడు జంతువులు గణన చేయు కార్యక్రమం మొదలుపెట్టిందని, జన గణన, కుల గణన చేయాలని ఎన్నో ఏళ్లుగా ఉద్యమాలు చేస్తున్నా పట్టించుకోని ఈ ప్రభుత్వాలు పశు గణన చేస్తాం అనటం ఎంతో హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మనుషులకు ఏమాత్రం విలువ ఇస్తున్నాయి అనేదానికి ఇది ఒక నిదర్శనమన్నారు. పశు గణన జరగాలని, అలాగే జన గణన భాగంగా కుల గణన జరగాలని డిమాండ్ చేశారు. దీని వలన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలకు వారివారి జనాభాను బట్టి విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాల్లో రిజర్వేషన్లను అమలు జరపటం వలన దేశం సమూలంగా అభివృద్ధి జరగటానికి అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు.

అధిక ఆదాయ కల్పనకే మెప్మా అర్బన్ మార్కెట్ : కమిషనర్

విశాలాంధ్ర-తెనాలి : ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆశయాలను అనుసరించి మెప్మా రాష్ట్ర మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్‌భరత్ ఆదేశాల మేరకు తెనాలి పురపాలక సంఘంలో స్వయం సహాయక సంఘం సభ్యులు వివిధ బ్యాంకుల నుండి ఋణాలు తీసుకొని ఇంటి వద్దే ఉత్పత్తులను తయారు చేసుకొని చిన్న వ్యాపారాలు చేసుకోవడం జరుగుతుందని తెనాలి మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వారి ఉత్పత్తులకు ఎక్కువ ఆదాయం కల్పించడం కోసం అర్బన్ మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి నెల రెండు రోజులు మెప్మా అర్బన్ మార్కెట్‌ను నిర్వహించాలని రాష్ట్ర మిషన్ డైరెక్టర్ ఆదేశించారని అన్నారు. అందులో భాగంగా తెనాలి పట్టణంలో శుక్రవారం ఉదయం ప్రారంభించామని చెప్పారు. ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక ఈ కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడుతూ మెప్మా అర్బన్ మార్కెట్ గురించి పురపాలక సంఘంలో సహాయక సంఘ సభ్యులందరూ వారు తయారు చేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ కల్పించుటకు అర్బన్ మార్కెట్ ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని అన్ని గ్రూపుల సభ్యులు పెద్దఎత్తున స్పందించారు. ఎక్కువ మంది గ్రూపు సభ్యులు తమ ఉత్పత్తులను అమ్ముకున్నారని చెప్పారు. కార్యక్రమంలో సి.యం.యం. జి.విజయకుమారి, సి.ఓ.లు, ఆర్.పి.లు తదితరులు పాల్గొన్నారు.

కేసీపీ మైన్స్ ముగింపు భద్రతా వారోత్సవాలు

విశాలాంధ్ర-మాచర్ల : ప్రజలకు నాణ్యమైన ప్రోడక్ట్‌ను అందించడంతో పాటు, కార్మికులకు భద్రత కల్పించటమే కేసీపీ సంస్థ లక్ష్యమని మాచర్ల ప్లాంట్ మేనేజర్ వి.వెంకట రమణ అన్నారు. మైన్స్ భద్రతా ముగింపు వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జీఎం వెంకటరమణ మాట్లాడుతూ కేసీపీ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం పర్యావరణ పరిరక్షణకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మైన్స్‌లో కార్యకలాపాల నిర్వాహణ జరుగుతుందన్నారు. సమిష్ఠ కృషితో ప్రమాద రహిత పని ప్రదేశంగా కేసీపీని నడపటం గర్వించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో పి.రాజేష్ రెడ్డి, కె.మహేశ్వరరెడ్డి, జయజ్యోతి, ఎస్.నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన వైద్య సేవలు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించటానికి ఏపీఎస్ ఆర్టీసీ సంసిద్ధంగా ఉందని ఆ సంస్థ ఈడీ వెంకటేశ్వరరావు చెప్పారు. శుక్రవారం ఆయన చిలకలూరిపేటలో విస్తృతంగా పర్యటించారు. చిలకలూరిపేట నుంచి విజయవాడ వెళ్లే బస్సులో ప్రయాణించి, ప్రయాణికుల సమస్యలు తెలుసుకున్నారు. బస్టాండ్ ప్రాంగణంలో సౌకర్యాలు, ప్రయాణికుల సమస్యలు గురించి ఆరా తీశారు. కళామందిర్ సెంటర్‌లో పర్యటించి స్థానిక ఆర్టీసీ ప్రయాణికుల నుంచి సూచనలు, సలహాలు అడిగి తెలుసుకున్నారు. డిపో ఆవరణలో కార్మికులు, సిబ్బందిని అడిగి సమస్యలు తెలుసుకున్నారు.

నేడు ఏపీ పీఈటీ, ఎస్ఏ(పీఈ) అసోసియేషన్ ఎన్నికలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఏపీ పీఈటీ, ఎస్ఏ(పీఈ) అసోసియేషన్ గుంటూరు జిల్లా ఎన్నికలు ఈ నెల 26వ తేదిన మధ్యాహ్నం 2 గంటలకు తెనాలి చెంచుపేటలోని డీఎస్ఏ స్టేడియంలో జరుగుతాయని అసోసియేషన్ అధ్యక్షులు చంద్ర వినయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు హాజరుకావాలని కోరారు.

రాష్ట్రాభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర-దుర్గి : రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, నర్సరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు అన్నారు. పార్టీ నాయకులు వెన్నా శ్రీనివాసరెడ్డి అడిగొప్పల అమ్మవారి మొక్కుబడి వేడుక కార్యక్రమానికి ఆహ్వానం మేరకు శుక్రవారం వారు అమ్మవారి దేవస్థానం వద్దకు విచ్చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి ఏర్పాటు చేసిన వేడుకకు హాజరైన ఎమ్మెల్యేలు పార్టీ నాయకులతో ముచ్చటించారు. అనంతరం అందరితో కలిసి భోజనం చేశారు.

అమ్మవారి సేవలో... ఎమ్మెల్యేలు

మండల పరిధిలోని అడిగొప్పల గ్రామ శివారు నిదానంపాడు అగ్రహారంలో కొలువై ఉన్న మహాశక్తి పీఠం, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అడిగొప్పల శ్రీలక్ష్మీ అమ్మవారిని ఎమ్మెల్యేలు జూలకంటి, యరపతినేని, చదలవాడ అరవిందబాబు దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వారు వేడుకున్నారు. దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సైదమ్మబాయి ఆధ్వర్యంలో వారిని అమ్మవారి సన్నిధికి తీసుకెళ్లారు. ధర్మకర్త, ఈవో శేషవస్త్రాలు, పూలమాలలతో ఎమ్మెల్యేలను సన్మానించి, అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు.

పశుగణ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పెదకాకాని : పశుసంవర్ధక రంగంలో భవిష్యత్తు ప్రణాళిక రూపకల్పన కోసం నిర్వహిస్తున్న 21వ అఖిల భారత పశుగణనకు గృహాలకు వచ్చిన విషయ సేకరణదారులకు అవసరమైన సమాచారాన్ని ఇచ్చి ప్రజలందరూ సహకరించాలని పశు సంవర్ధక శాఖ వైద్యాధికారి సుబ్బారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా పోస్టర్ ఆవిష్కరించారు. పశుసంవర్ధక రంగంపై ఆధారపడిన కుటుంబాల జీవనోపాదులు మెరుగుపరిచేందుకు దేశవ్యాప్తంగా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పశుగణ చేయడం జరుగుతుందని తెలిపారు.

27 నుంచి దూరవిద్య పరీక్షలు

విశాలాంధ్ర-మంగళగిరి : ఏఎన్‌యూలోని దూరవిద్యా కేంద్రం నిర్వహిస్తున్న పీజీ, యూజీ పరీక్షలు ఈ నెల 28వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని దూరవిద్య పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్ తెలిపారు.

ఉచిత గ్యాస్‌పై హర్షాతిరేకాలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రభుత్వం దీపావళి పండుగ కానుకగా ఉచిత గ్యాస్ సిలెండర్ ప్రకటనతో మహిళల నుండి పెద్ద ఎత్తున హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవి పేర్కొన్నారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో తెలుగు మహిళలతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాసరి జ్యోతి, డాక్టర్ కల్పన, నేపాక పద్మ, కార్పొరేటర్ శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌ను సందర్శించిన ఎమ్మెల్యే

స్థానిక పీవీకే నాయుడు కూరగాయల మార్కెట్ ఎమ్మెల్యే మాధవి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలు వ్యాపారస్తుల నుండి అక్కడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మార్కెట్‌కు వచ్చే ప్రజలు, వ్యాపారస్తులు అవసరమైన మౌలిక సదుపాయాలకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక జెండా చెట్టు, గాజుల వారి వీధి, సంపత్ నగర్ లోని మాబు సుభాని దర్గా వద్ద జరిగిన గ్యార్మీ షరీఫ్ వేడుకల్లో ఎమ్మెల్యే హాజరయ్యి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

పోలీస్ సిబ్బందికి జీజీహెచ్ అభినందన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పోలీస్ అమర వీరుల వారోత్సవాలు సందర్భంగా గుంటూరు జీజీహెచ్ బ్లడ్ బ్యాంక్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, హెచ్‌డీ ఎఫ్‌సీల సంయుక్త ఆధ్వర్యంలో సుమారు 100 మంది మంగళగిరి 6వ బెటాలియన్ అధికారులు, పోలీసులు రక్తదానం శుక్రవారం చేశారు. ఈ కార్యక్రమానికి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. సామాజిక బాధ్యతలో భాగంగా రక్తదానం చేస్తున్న పోలీసు సిబ్బందిని అభినందించారు. డాక్టర్ సురేష్ కుమార్ పర్యవేక్షణలో ఈ రక్తదాన శిబిరం జరిగింది. వందసార్లు రక్తదానం చేసిన పి.ఉమామహేశ్వరావుని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మానవత కుటుంబ సభ్యులు వర్రె సుబ్రహ్మణ్యం, కె.ఆనంద్, ఎన్.సాంబశివరావు, టి.ధనుంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జిల్లా ఆర్య వైశ్య యువజన సంఘం అధ్యక్షుడు మాశెట్టి సాత్విక్ రామ్ శుక్రవారం ఉన్నత పాఠశాలకు కంప్యూటర్‌ను బహుకరించారు. హైదరాబాద్‌లోని రోటరీ క్లబ్ ఏలూరి పూర్ణచంద్రరావు సహకారంతో ఇచ్చారు. ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చీదెళ్ళ రాము, మండల శాఖ అధ్యక్షుడు దేవరశెట్టి రమేష్, భాజపా అధ్యక్షుడు ముప్పల మనోజ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కీటకనాశినిలో డీసీఎం శ్రీరామ్ నూతన ఉత్పాదన..

విశాలాంధ్ర - వినుకొండ : నూతన సాంకేతిక పరిశోధనతో డీసీఎం శ్రీరామ్ కంపెనీ రూపొందించిన కీటకినాశిని ఉత్పాదనలు ఆవిష్కరించామని కంపెనీ మేనేజర్ ఆదిత్య విక్రం తెలిపారు. పట్టణంలోని డిస్ట్రిబ్యూటర్ శ్రీ లక్ష్మీనరసింహ ట్రేడర్స్ ఆధ్వర్యంలో మార్కాపురం రోడ్డులోని శ్రీరామ కన్వర్షన్ హాల్లో శుక్రవారం డీలర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిత్య విక్రం మాట్లాడుతూ డీసీఎం శ్రీరామ్ కంపెనీ నూతనంగా తీసుకొచ్చిన ఉత్పాదనలు కీటకి నాశిని, పంట పెరుగుదలకు అద్భుతంగా పనిచేస్తాయన్నారు. డీసీఎం శ్రీరామ్ క్రోన్‌లి పురుగుమందు వరి పైరును ఆశించు ఆకు చుట్టు పురుగు మరియు కాండము తలుచు నివారణకు అద్భుతమైన కీటకానాశిని అని తెలిపారు. శ్రీరామ్ ట్రెక్స్ టర్ మిరప పంటను ఆశించు తామర పురుగు మరియు నల్ల నల్లి (బ్లాక్ త్రిప్స్)ను నివారిస్తుందన్నారు. శ్రీరామ్ ప్రోటీజన్ ప్లస్ జింకు లోప నివారణకు, పంట పెరుగుదలకు మంచి ఉత్పాదకమని తెలిపారు. డీసీఎం శ్రీరామ్ కంపెనీ తీసుకువచ్చిన నూతన ఉత్పాదకాలను రైతులు ఉపయోగించి పంటలను రక్షించుకొని మంచి దిగుబడి పొందాలని ఆయన ఆకాంక్షించారు. సమావేశంలో కంపెనీ ఏపీ హెడ్ వెంకటేశ్వర్లు, సదాశివరావు, 56 మంది డీలర్లు పాల్గొన్నారు.

మహారాజశ్రీ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఓ.ఎస్.నెం.342/2022

బిట్వీన్
అన్నవరపు వెంకట్రావు - వాది
మరియు
కొల్లిపర జగదీష్ - ప్రతివాది
టు
ప్రతివాది: కొల్లిపర జగదీష్, తండ్రి మల్లికార్జున రావు, డోర్ నెం. 1-70, పొత్తూరి గోపాల్ గోల్డ్‌షాపు ఎదురు, మెయిన్ బజార్, వినుకొండ టౌన్ అండ్ మున్సిపాలిటీ, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన నీకు శ్రీకోర్టువారు ఎన్ని పర్యాయములు సమను పంపినను నీవు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున పేపరు పబ్లికేషన్ ద్వారా శ్రీ కోర్టువారు నోటీసు ఆర్డరు వేసినందున ది. 06-11-2024 ఉదయం 10.00గంటలకు పైన తెలిపిన శ్రీకోర్టునందు నీవు స్వయంగాగాని లేక ప్లీడరు గారి ద్వారాకాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలియజేసుకొనవలయును. లేనియెడల నీ పరోక్షమున పై దావా తీర్మానము చేయబడును.
వాయిదా తేది: 06-11-2024
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
గంధం వెంకటేశ్వర్లు, బి.ఎ., బి.యల్., న్యాయవాది & నోటరి, వినుకొండ, పల్నాడుజిల్లా. సెల్ : 7382041343.
వినుకొండ, తేది : 26-10-2024.

మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

హెచ్.ఎం.ఓ.పి.నెం.172/2022

బిట్వీన్
యర్రబాటి రమేష్ - పిటిషనర్
వర్సెస్
యర్రబాటి హైమావతి - రెస్పాండెంట్
పై నెంబరు హెచ్.ఎం.ఓ.పి.లో రెస్పాండెంట్ ఐన మీకు నోటీసులను పైకోర్టు వారి నుండి పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ నోటీసును ఈ పేపర్ పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని శ్రీకోర్టువారు ది.13-11-2024కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం.10-30ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ తరుపు వకీలు గారి ద్వారాగాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనియెడల శ్రీ కోర్టువారిచే మీ పరోక్షమందు తీర్మానించెదరు.
వాయిదా తేది: 13-11-2024
పి. చినమస్తాన్, ఎస్.కె.ఎన్.మస్తాన్, అడ్వకేట్స్, గురజాల.

CHANGE OF NAME

I, RAVINUTHALA PARTHA SARADHI PRASANNANJANEYA KUMAR (Old Name), S/o Viswanadham, resident of D.No. 2-1-22, Flat No.301, Mettu Nagireddy Avenue, Stambalagaruvu, Guntur-522006, A.P. I have changed my name as RAVINUTHALA PARDHA SARADHI PRASANNANJANEYA KUMAR (New Name). Hereafter my name is known as RAVINUTHALA PARDHA SARADHI PRASANN ANJANEYA KUMAR (New Name).

మద్యం షాపుపై స్థానికులు ఆందోళన

విశాలాంధ్ర-విజయవాడ: జనావాసాల మధ్య మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేయవద్దని శుక్రవారం స్థానికులు ఆందోళనకు దిగారు. కొత్తపేట గులాం మొహిద్దిన్ వీధిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మద్యం షాపును అక్కడ పెట్టవద్దని చుట్టు ప్రక్కల నివాసం ఉంటున్న వారు నిరసనకు దిగారు. ఎక్కడనా ప్రజలు వైన్ షాప్ వద్దని వ్యతిరేకిస్తారో అక్కడ షాపులు పెట్టవద్దని సాక్షాత్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించారని గుర్తు చేశారు. సమాచారం తెలుసుకుని పరిశీలనార్థం అక్కడికి వెళ్లిన సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావుకి స్థానికులు మద్యం దుకాణం ఉండటం వల్ల తమకు ఎదురైయ్యే సమస్యలను వివరించారు. కోటేశ్వరరావు వెంట కార్యదర్శి వర్గ సభ్యులు కొట్టు రమణారావు, పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు సింగరాజు సాంబశివరావు స్థానిక పెద్దలు కొరగంజి జగన్నాధం పాత్రుడు ఉన్నారు.

కాలువ బండ్‌లను సుందరి కరించండి

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలోని కాలువ బండ్‌లలో ఉన్న వ్యర్థాలను తొలగించటంతో పాటు కాలువ బండ్‌లను సుందరీకరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా కమిషనర్ శుక్రవారం మధురానగర్ వద్ద ఏలూరు కాలువ బండ్‌ను ఇంజనీరింగ్ అధికారులతో పరిశీలించారు. ఏలూరు కాలువకు ఇరువైపుల ఉన్న బండ్‌లలో ఆక్రమణలు జరుగకుండా ఫెన్సింగ్ వేయటంతోపాటు మొక్కలు నాటి సుందరీకరించాలని అధికారులను ఆదేశించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రజలకుకొరకు వాకింగ్ ట్రాక్, పాత్‌వే, ఆట పరికరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులతో చేపట్టిన ఈ పనులను త్వరితి గతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ పర్యటనలో సూపరిండెంటింగ్ ఇంజనీర్ సత్యనారాయణ, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

26 నుంచి టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-కంచికచర్ల: టీడీపీ జాతీయ అధ్యక్షుడు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), మరియు నంది గామ నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి తంగి రాల సౌమ్య సూచనలతో మండలంలోని తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈనెల 26న మండలంలోని కంచికచర్ల టీడీపీ కార్యాలయంలో ప్రారంభిస్తున్నట్లు మండల టీడీపీ అధ్యక్షుడు కోగంటి బాబు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ వార్డు నెంబర్లు పరిధి నుంచి టీడీపీని బలోపేతం చేయడమే ముఖ్య ఉద్దేశం అని కోగంటి అన్నారు. అందుకు సభ్యత్వ నమోదు రుసుము రూ. 100లు చెల్లించి రసీదు పొందాలని తెలియజేశారు. సభ్యత్వం తీసుకున్న వ్యక్తికి ఐదు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ రూపంలో పార్టీ అందిస్తుందని ఆయన వివరించారు.

క్రైస్తవ సంఘాల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - గుడివాడ : ప్రపంచ దేశాలల్లో శాంతి కలగాలని కన్నల్ జోసఫ్ అన్నారు. శుక్రవారం స్థానిక

షాలిమిషనర్మీ దేవాలయంలో గుడివాడ డివిజన్‌స్థాయి కమాండర్ మేజర్ ఇంటి దేవఎబినెజర్, పద్మ వతిల అధ్వర్యంలో క్రైస్తవ సంఘల అత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మద్రాసు నుండి షాలిమిషనర్మీ కన్నల్ జోషప్ పాల్గొని ప్రపంచ శాంతి కోసం ప్రతేక ప్రార్ధనలను నిర్వహించారు. షాలిమిషనర్మీ మేజర్లు బి.ప్రభుదాస్, విజయ్‌కుమార్, రూత్‌కుమారి, బోడ డానియల్, బెనర్జీ, సంఘ పెద్దలు నత్త భూషణ్ కుమార్, కోరంరాజు, గుమ్మడి ఏసు మరియమ్మ సంఘ కాపరులు, సంఘ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే సమస్యలపై 28 అర్జీలు

విశాలాంధ్ర-పమిడిముక్కల: అక్టోబరు 25: ఇటీవల భూముల రీసర్వే పై సమస్యలు పరిష్కారానికి ముళ్ళపూడిలో 28 అర్జీలు వచ్చాయని తహాశీల్దార్ నవీన్ కుమార్ తెలిపారు. శుక్రవారం ముళ్ళపూడి పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నవీన్ కుమార్ మాట్లాడుతూ కొత్త పట్టాదారు పాసుపుస్తకాలుకు-20, ఇంటిపేరు దిద్దుబాటుకు-01 డిజిటల్ సంతకం-01 విస్తీర్ణ సర్దుబాటుకు -06 వెరసి 28 అర్జీలు వచ్చాయని, వీటిని రెవిన్యూ సిబ్బంది పరిష్కరిస్తారని తెలిపారు. సర్పంచ్ పక్కాల అంజిబాబు, మండల సర్వేయర్ సుధీర్ వీఆర్‌ఓ శివ శంకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కళాశాల, పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు ఆదేశాల మేరకు పోలీస్ యంత్రాంగం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని కళాశాలల్లో, పాఠశాలల్లో విద్యార్థులకు "సైబర్ నేరాలు అరికట్టేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు యువత పాత్ర" అనే అంశంపై శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రతి రోజు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజా రక్షణ కోసం ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన అమర వీరులకు ఘన నివాళులర్పిస్తున్నారు. పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించబడిన వ్యాసరచన పోటీలకు విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసికొని పాల్పడే సైబర్ నేరాలను అరికట్టడంలో యువత పాత్ర ఎంతో ముఖ్యమని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి లని అవగాహన కల్పించారు. మంచి సమాజం నిర్మించడంలో విద్యార్థుల, యువత పాత్ర కీలకమని, క్రమశిక్షణ తో చదవడమే కాకుండా సత్ప్రవర్తనతో తల్లితండ్రుల ఆశయాలకు చేరువ కావాలన్నారు. చెడును దూరం చేసుకొని మంచికి బాటలు వేసుకోవాలని పోలీసు అధికారులు తెలియజేశారు.

బస్‌లను పెంచాలని ఈడీకి ఈయూ విజ్ఞప్తి

విశాలాంధ్ర-విజయవాడ: ప్రభుత్వం ప్రవేశపెట్ట దలచిన మహిళల ఉచిత రవాణా సౌకర్యం స్కీమ్ వచ్చేలోపే బస్సుల సంఖ్యను పెంచేందుకు కృషిచేయాలని ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్రకమిటీ నాయకులు ఈడీ(ఆపరేషన్స్)కి విజ్ఞప్తి చేశారు. ఆర్టీసి హౌస్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్సు)గా శుక్రవారం బాధ్యతలు తీసుకున్న అందవరపు అప్పలరాజుని ఈయూ నాయకులు సత్కరించారు. అలాగే ఇటీవల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఇంజనీరింగు) టి.చెంగల్ రెడ్డిని ఈయూ రాష్ట్రకమిటీ, విజయవాడ నాన్ ఆఫరేషన్ కమిటి కలసి సత్కరించారు. ఈ సందర్భంగా ఈయూ నాయకులు మాట్లాడుతూ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం కాలం చెల్లిన బస్సులు ఉన్నాయని వాటి స్థానంలో కొత్త బస్సులు ప్రవేశ పెట్టాలని గ్యారేజ్‌లలో ఖాళీ ఉన్న సిబ్బందిని భర్తీ చేసేందు కు కృషిచేయాలని, వర్కుషాపులు పటిష్టం చేయాలని, విడి భాగాలు సరఫరా చేయాలని, పని చేసేందుకు అవసరమైన సామాగ్రి ఇవ్వాలని కోరారు. బస్సుల సంఖ్య పెంచటంతో పాటు కొత్త బస్సులు ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అందుకు రవాణామంత్రి కృషిచేస్తున్నారని ఈడీ అప్పలరాజు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి జీవీ.నరసయ్య ఈయూ కార్యనిర్వాహక అధ్యక్షుడు పి.సుబ్రమణ్యంరాజు, ఉప ప్రధాన కార్యదర్శులు ఎం.డి.ప్రసాద్, జి.నారాయణరావు, పి.బానుమూర్తి, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఎస్.న్.నారాయణ, జీఎస్.నారాయణతో పాటు విజయవాడ జోనల్ కార్యదర్శి వై.శ్రీనివాసరావు విజయవాడ నాన్ ఆపరేషన్ రీజనల్ అధ్యక్షుడు ప్రసాద్, కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు శంకుస్థాపన

విశాలాంధ్ర - గుడివాడ : గత 20ఏళ్ళుగా గుడివాడలో అరాచక పాలన సాగితే కేవలం ఐదు నెలల కూటమి ప్రభుత్వ పాలనలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతు న్నాయాని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం గుడివాడ రూరల్ మండలం చౌటపల్లి గ్రామంలో రూ.5లక్షల రూపాయ లతో ఫిల్టర్ బెడ్ల మరమ్మత్తు పనులకు, రూ.41.20 లక్షలతో గ్రామ ంలో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. 20ఏళ్లలో గుడివాడలో అవినీతి తప్ప, రోడ్ల అభివృద్ధికి గుప్పెడు మట్టి పొయ్యలేదన్నారు. కనీసం ప్రజలకు త్రాగునీరు కూడా అందించలేకపోయా రన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడమే లక్ష్యంగా చంద్ర బాబు-పవన్ కళ్యాణ్-మోదీ నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు వాసే మురళి, నాయకులు కామేపల్లి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఓటు నమోదు ప్రక్రియకు మరిన్ని చర్యలు అవసరం

విశాలాంధ్ర-విస్సన్నపేట : ఎమ్మెల్సీ ఎన్నికల్లో యువత ఓటు నమోదు చేసుకునే ప్రక్రియలో మరిన్ని చర్యలు అవసరమని పీటీఎల్‌యూ (ప్రైవేటు టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్) నాయకులు కోరారు. స్థానిక రెవిన్యూ కార్యాలయంలో ఈ మేరకు వారు వినతిపత్రం అందజేసి, అనంతరం మాట్లాడారు. డిగ్రీ పూర్తి చేసిన యువత ఓటు నమోదు చేసుకు నేందుకు విస్సన్నపేటలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. రెవిన్యూ కార్యాలయంలో సిబ్బంది ఇతర విధుల్లో నిమగ్నమవ్వటం, సిబ్బంది ఉన్నా, సర్వర్ మొరాయించటం వంటి సమస్య లతో ఓటు నమోదు ప్రక్రియ మందగిస్తోందన్నారు. అర్హత ఉన్న అందరూ ఓటు హక్కు పొందేందుకు వీలుగా కార్యాలయ ప్రాంగణంలో ఒక ఉద్యోగితో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. సంఘం రాష్ట్ర కన్వీనర్ ఈదా శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బొట్ల శివసత్యనారా యణ, రిటైర్డు అధ్యాపకుడు ముంగా జయరాజు వినతిపత్రం అందించినవారిలో ఉన్నారు.

సన్నిహితుడైన మిత్రుడుని కోల్పోయాను

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి నాట్యంలో నిష్ణాతులై ఎంతోమంది శిష్యులను, ప్రశిష్యులను తయారు చేసిన మిత్రులు, కేంద్ర సంగీత నాటక అకాడమీ అమృత అవార్డు గ్రహీత మహం కాళి శ్రీమన్నారాయణ (84) కోల్పోయానని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని శ్రీశై లం చరిత్ర సంస్కృతి ప్రాంగణ పీఠాధిపతి, కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్యకళాపీఠం ప్రధానాచార్యులు డాక్టర్ ఎం శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేస్తూ నివాళులర్పించారు. ఆయన మరణించారన్న సమాచారం తెలుసు కున్న ప్రిన్సిపాల్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఇటీవల కేంద్ర సంగీత నాటక అకాడమీ తొలిసారిగా ప్రవేశ పెట్టిన "ఆజాదికా అమృత మహోత్సవ్" అవార్డు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ తీసుకున్న తొలి కళాకారులని ఆయన నాట్య సేవలను ప్రశంసించారు. ఆయనతో పాటు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి మృతికి నివాళులు

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు లో సీపీఐ సానుభూతి పరుడు కొత్తపల్లి పుల్లయ్య (69) గుండె నొప్పితో శుక్రవారం ఉదయం మృతి చెందారు. ఈయనకు భార్య సావిత్రి, కుమారుడు, కుమార్తె వున్నారు. ఆయన మృతదేహాన్ని బైపాస్ రోడ్డులో వున్న ఆయన గృహంలో ఉంచారు. విషయం తెలుసుకున్న సీపీఐ సీనియర్ నాయకులు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వలంకొండ బ్రహ్మం, బోళ్ల రవికుమార్, జిల్లేపల్లి జిన్నా, కటారపు కన్నయ్య, పుల్లయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోని మోటూరు మండపల్లి రైల్వే స్టేషన్ మధ్యలో సుమారు 30 సంవత్సరాల వయసు కలిగిన వ్యక్తి గుర్తు తెలియని రైలు ఢీకొని మృతి చెందినట్లు రైల్వే ఎస్ఐ వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మృతుని ఎఆర్ పేరుతో ఉన్న గులాబీ రంగు టీషర్టు, లైట్ బ్లూ కలర్ ప్యాంట్ ధరించి, గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నట్లు తెలిపారు. ఎవరికైనా మృతుని సమాచారం తెలిసిన ఎడల గుడివాడ రైల్వే ఎస్సై సెల్ నెంబర్ 9440627570 తెలియజేయలన్నారు.

సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : హిందూ దేవాలయాల్లో పాలక మండలి కమిటీలో స్థానం కల్పించినందుకు మన ముఖ్యమంత్రి చంద్ర బాబుకు అభినందనలు తెలియజేసి ఆయన చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయ కేశఖండన శాల నాయి బ్రాహ్మణులు పెనుగంచిప్రోలు గ్రామంలో ని శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం వద్ద కేశఖండన శాలలో శుక్రవారం నాయి బ్రాహ్మణులకు జీవోలు ప్రకారం దేవాలయాలలోపాలకవర్గ సభ్యులుగా నియమించి నందుకు గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడుకు నాయి బ్రాహ్మణులకు దేవస్థానాలలో పాలక మండలి సభ్యులుగా చేర్చి నందుకు ఈ ప్రభుత్వ నాయి బ్రాహ్మణు లను గుర్తించినందుకు వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ. నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించిన అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ తెలుగుదేశం పార్టీ సాధికారిక కమిటీ సాధికారిక కమిటీ సభ్యులు కొలిపాక బ్రహ్మం, కోలిపాక నాగేశ్వరరావు, ఏలూరు కృష్ణ, ఏలూరు చిన్న, నాగబాబు, వెంకటేష్, కొలిపాక పెద్ద బ్రహ్మం, ఆదిమూల ఏడు కొండలు మార్క్ పూడిసాయి తదితరులు పాల్గొన్నారు.

అన్ని శాఖల సమన్వయంతో
నాగుల చవితి విజయవంతం చేస్తాం
డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాద్

విశాలాంధ్ర-మోపిదేవి : అన్ని శాఖల సమన్వయంతో నాగుల చవితి వేడుకలను విజయవంతం చేస్తామని డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాద్ పేర్కొన్నారు. నవం బరు ఐదో తేదీన జరిగే నాగుల చవితి వేడుకలను పురస్కరించుకొని అన్ని శాఖల అధికారులతో మోపిదేవిలోని శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం మధ్యాహ్నం నాగుల చవితి సమ న్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. శ్రీరామ వరప్రసాదరావు మాట్లాడుతూ, నాగుల చవితి పండుగకు మోపిదేవిలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకోవడానికి వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం తెల్లవారు జామున మూడు గంటల నుండి భక్తులు పుట్టలో పాలు పోసుకు నేందుకు అనుమతి యివ్వానున్నట్లు పేర్కొన్నారు. భక్తులకు ఉచిత దర్శనం, ఉచిత ప్రసాదం, క్యూలైన్లో వేచి ఉండే భక్తులకు త్రాగునీరు, మజ్జిగ, చిన్న పిల్లలకు పాలు అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులను నడపనున్నట్లు పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ శ్రీరామ వరప్రసాద్ పేర్కొన్నారు. తహసిల్దార్ ఎం శ్రీవిద్య అధ్య క్షతన జరిగిన ఈ సమావేశంలో చల్లపల్లి సీఐ కే. ఈశ్వరరావు, ఎస్సై వీర వెంకట సత్యానారాయణ, ఆలయ సూపరింటెండెంట్ బొప్పన సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండల టు వీలర్ యూనియన్ సభ్యుడు, కోసూరులో మెకానిక్ కొక్కిలిగడ్డ ఏసురత్నం (45) అనారోగ్యంతో మృతి చెందడంతో యూనియన్ సభ్యులు ఆర్థిక సహకారం అందజేశారు. అతను లివర్ కామెర్లు మూలంగా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోవడంతో స్పందించిన యూని యన్ సభ్యులు అందించిన రూ. 10వేలు కుటుంబానికి అందజేశారు. అతని భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చికిత్స కోసం రూ.5వేలు సభ్యుల ద్వారా సేకరించి ఇచ్చినట్లు నాయకులు శుక్రవారం వివరించారు. ఆ కుటుంబానికి భరోసా కల్పించినట్లు యూనియన్ నాయకులు తెలిపారు.

రీ సర్వే పై గ్రామ సభలు

విశాలాంధ్ర-పెదపారుపూడి: రాష్ట్రంలో గతంలో జరిగిన రీ సర్వే పై గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు, ఆ సర్వే లో లోపాలు తప్పులున్నాఎడల వాటిని సరిదిద్దుకోవటానికి అన్ని గ్రామాలలో సభలు నిర్వహించి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఈ సభలను సద్వినియోగించుకోవాలని గుడివాడ డివిజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ సీహెచ్ జెబి బాబు శుక్రవారం అన్నారు. మండలం లోని గురువిందగుంట గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద రీ సర్వేలో వచ్చిన భూ సమస్యల పరిష్కార సమావేశం ప్రజల కోసం నిర్వహించారు. కార్యక్రమంలో మండల రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ డి సుందరరావు, వీఆర్ఓ పి. రాజాబాబు, పంచాయతీ కార్యదర్శి ఎం విజయ్ కుమార్, గ్రామ సర్వేయర్ వి కీర్తి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సేఫ్టీ ఎక్విప్మెంట్ పరికరాలు పంపిణీ

విశాలాంధ్ర-పెడన : పెడన శానిటేషన్ కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సాకారంతో సేఫ్టీ ఎక్విప్మెంట్ పంపిణీ చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ఎం గోపాల్ రావు తెలిపారు స్వచ్ఛంద కార్పొరేషన్ సహకారంతో పట్నంలోని మున్సిపల్ కార్యాలయంలో శానిటేషన్ కార్మికులకు శరీర ఆరోగ్య పరిరక్షణ పరికరాలను అందజేశారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య మాట్లా డుతూ శానిటేషన్ కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే పట్టణ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు మీరందరూ కృషి చేస్తారని, తెలియజేస్తూ ప్రభుత్వం మీకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పూలబాబు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : మహిళలు అర్థిక స్వాలంభన సాధించాలనే లక్ష్యంగా చేసుకుని వాస్తు హౌసింగ్ ఫైనాన్స్, భారత్ కేర్స్ సంయుక్త ఆధ్వర్య ంలో వారికి వ్యాపార కార్యక్రమాలపై శిక్షణ తరగతులు నిర్వహించినట్లు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ చిరంజీవి తెలిపారు. నగరంలోని కండ్రిక, కృష్ణలంక, క్రీస్తురాజుపురం ప్రాంతాల్లో టైలరింగ్, టిఫిన్ సెంటర్, బ్యూటీ పార్లర్, క్యాటరింగ్, పచ్చళ్ళు తయారీ, మెడికల్ షాపు, కిరాణా దుకాణం తదితర 180 మహిళా వ్యాపారులు, ఔత్సాహికులకు వ్యవస్థాపకత అభివృద్ధి, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యతలో 9 రోజుల పాటు

ఎంటర్ప్రెన్యూర్షిప్ శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాల ఆధారంగా మహిళలు మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మేనేజర్ పూజా భారతి, లీడ్ కోఆర్డినేటర్ ఆశిష్ త్రిపాఠి, కండ్రికలోని కేర్ అండ్ షేర్ సెంటర్లో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న 80 మంది పారిశ్రామికవేత్తలకు ధృవీ కరణ పత్రం అందజేయడం జరిగిందని, త్వరలోనే ఉంచి ఉడాన్ పథకం ద్వారా రూ.30వేలు విలువ కలిగిన సామాగ్రిని అందజే యను న్నట్లు తెలిపారు. జరిగిన ఈ స్నాతకోత్సవ కార్యక్రమానికి అంబేద్కర్ ఓపెన్ యూని వర్సిటీ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ అజంతా కుమార్, నున్న పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విమల, వీఆర్వో శ్రీనివాస రావు, శానిటరీ ఇన్స్పెక్టర్ గోపీ, కృపా ఫౌండేషన్ రవీంద్ర, రత్నం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

చాగంటి కోటేశ్వరరావుతో
మండలి బుద్ధప్రసాద్ భేటీ

విశాలాంధ్ర-అవనిగడ్డ : ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావుతో అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ సమావేశమయ్యారు. హైదరాబాద్లో

చాగంటి వారిని కలిసిన మండలి బుద్ధప్రసాద్ తాను వ్రాసిన "కృష్ణం వందే జీవనా ధారం. కృష్ణాజిల్లా ప్రగతి - నా జ్ఞాపకాలు" అనే పుస్తకాన్ని ఆయనకు బహుకరించారు. 50 ఏళ్లకు పైగా కృష్ణాజిల్లాతో తనకున్న అనుబంధాన్ని ఈ పుస్తకంలో నెమరవేసుకున్నానని మండలి చాగంటి వారికి వివరించారు. పద్మశ్రీ పురస్కార గ్రహీత "రైతునేస్తం" వెంకటేశ్వర రావు, బుద్ధ ప్రసాద్ అల్లుడు శీలం అశ్విన్ కుమార్ లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-గుడివాడ : శనివారం గుడివాడ పట్టణ విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.బి శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. పట్టణ పరిధిలో శనివారం ఉదయం 9 నుండి 1.గంటల వరకు, విద్యుత్ లైన్, సబ్ స్టేషన్లో మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా అంతరాయం కల్గుతుందన్నారు.

భక్తులను అల్లరింపజేసిన కోలాట బృందం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచి ప్రోలులో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయంలో గన్నవరంకు చెందిన తిరుపతమ్మ కళా నాట్యమండలి బృందం వారు ఆలయంలో కోలాట ప్రదర్శన శుక్రవారం నిర్వహించి. భక్తులను అల్లరింపజేశారు.

వీరులపాడు మండల సీపీఎం కార్యదర్శిగా చాట్ల రవి

విశాలాంధ్ర-వీరులపాడు: సీపీఎం వీరులపాడు మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా చాట్ల రవి ఎన్నికయ్యారు. వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో సోమవారం సిపిఎం వీరులపాడు మండల ఎనిమిదవ మహాసభలు నిర్వహించారు. ఈ మహా సభలకు కామ్రేడ్ కోదూరు పిచ్చేశ్వరావు, అద్దంకి స్వామి అధ్య క్షతన నిర్వహించారు. వీరులపాడు మండల కార్యదర్శి గా ఏకగ్రీవంగా చాట్ల రవిని ఎన్నుకొనగా నూతన మండల కమిటీ సభ్యులుగా పల్లె కంటి బాబు, షేక్ లాల్ అహ్మద్, గద్దం ప్రభాకర్, అద్దంకి స్వామి మార పాక శీను బాబు, గుంజి వీరయ్య మరియు చాంద్ బేగం లను ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడు చాట్ల రవి తెలిపారు. ఈ మహాసభలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బివి ఆంజనేయులు, కోట కల్యాణ్, జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు, మండల కమిటీ సభ్యులు, గ్రామ శాఖ సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన విజిలెన్స్ వారోత్సవాలు

విశాలాంధ్ర-కూచిపూడి: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 19వ తారీకు నుంచి కొనసాగుతున్న విజిలెన్స్ వారోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. పెదపూడి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ ఆధ్వర్యంలో" అవినీతి నిర్మూలన" పై 9,10 తరగతుల విద్యార్థినులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి తొలి మూడు స్థానాల్లో విజేతలతో పాటు వ్యాస రచన పోటీలలో పాల్గొన్న విద్యార్థినులకు సైతం ప్రోత్సాహక బహు మతులు అందజేశారు. ఆ శాఖ మేనే జర్ చిలుకరమేష్, బ్యాంకు సిబ్బంది, సిబ్బంది మహంకాళి సత్య శ్రీనివాస్, పాల్గొన్నారు.

ఆక్రమణలను తొలగించండి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : అనధికార ఆక్రమణలను తొలగించేందుకు ప్రతి ఒక్క సెక్రటరీ దగ్గర మాస్టర్ ప్లాన్ ఖచ్చితంగా ఉండాలని, మున్సిపల్, ప్రభుత్వ స్థలాలను సంరక్షించుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో, కమిషనర్ శుక్రవారం ఆక్రమణల తొలగింపుపై ప్లానింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరంలోని అనధికార ఆక్రమణలను అడ్డుకోవాలని తెగేసి చెప్పారు. నగరంలో అనధికార బ్యానర్లు, హోర్డింగ్‌లు ఎక్కడా లేకుండా చర్యలు తీసుకోవాలని, అధికారికంగా ఏర్పాటు చేసే హోర్డింగ్‌లకు ఖచ్చితంగా స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికెట్ చూసుకోవాలని ఆదేశించారు. అనధికార ఆక్రమణలు, అనధికార కట్టడాలను ఏమాత్రం ఉపేక్షించకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలన్నారు. సెక్రటరీ సిబ్బంది ప్రతి ఒక్కరూ ఒకరితో ఒకరు సమన్వయంతో పని చేయాలని, సచివాలయం పరిధిలో ఉన్న ఏ సమస్య అయినా సమన్వయంతో తక్షణ పరిష్కారాన్ని చేపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో చీఫ్ సిటీ ప్లానర్ జీవీజీఎస్‌వీ.ప్రసాద్, డీసీపీ చంద్రబోస్, ఏసీపీ మోహన్‌బాబు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, సచివాలయం ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

26న సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-వత్సవాయి: మండల కేంద్రమైన వత్సవాయి లోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 26వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మరియు జడ్పీటీసీ ప్రజా ప్రతినిధులు హాజరుకావాల్సిందిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాంబాబు తెలిపారు... సంబంధిత శాఖ అధికారులు నివేదికలతో హాజరు కావాల్సిందిగా కోరారు.

హిందీ నాటక పోటీల్లో

విజయవాడ డివిజన్‌కు ప్రథమ బహుమతి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : హిందీలో ప్రావీణ్యత సాధిస్తే మంచి ఫలితాలు సొంత చేసుకొవచ్చు అనే దానికి ఉదాహరణ జోనల్ హిందీ నాటక పోటీల్లో విజయవాడ డివిజన్ ప్రథమ స్థానంలో ఉండటమే అందుకు ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నామని డిఆర్ఎం నరేంద్ర ఎ. పాటిల్ తెలిపారు. ఈనెల 23,24 తేదీలలో సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో జరిగిన జోనల్ హిందీ నాటక పోటీల్లో విజయవాడ డివిజన్ "కపిరాజ్" నాటక పోటీలో మొదటి బహుమతిని గెలుచుకుంది. ఉత్తమ దర్శకత్వం, ఇతర రంగాలలో 08 బహుమతులను పొందింది. లైటింగ్, బెస్ట్ సౌండ్ ఎఫెక్ట్, బెస్ట్ కాస్ట్యూమ్స్, బెస్ట్ మేకప్, బెస్ట్ మ్యూజిక్, బెస్ట్ స్టేజ్ డెకరేషన్ ,బెస్ట్ క్యారెక్టర్, యాక్టింగ్ కోసం స్పెషల్ అవార్డ్‌తో పాటు డ్రామాను అందరూ మెచ్చుకున్నారు. ఈ అవార్డుల కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ నుండి రాజభాషా అధికారి ఎం.కె. నాగరాజు, సీనియర్ ప్యాసింజర్ రైలు డైరెక్టర్ ఎం.గోపాలకృష్ణ వారి బృందం అవార్డులను అందుకున్నారు. "కపిరాజ్" ఇది క్లాసిక్ రామాయణం నుండి ఇద్దరు సోదరులు వాలి, సుగ్రీవ మధ్య జరిగిన యుద్ధం యొక్క కథ ఆధారంగా నాటకం. ఈ సందర్భంగా శుక్రవారం డివిజనల్ కార్యాలయంలో అభినందన సభ నిర్వహించారు. డిఆర్ఎం మాట్లాడుతూ జోనల్ హిందీ నాటక పోటీల్లో విజయవాడ డివిజన్ ప్రథమ స్థానంలో నిలవటం సంతోషకరమన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి హిందీపై పట్టు సాధించాలని కోరారు. విజయ వాడ డివిజన్‌లోని వివిధ విభాగాల సిబ్బంది నాటకాన్ని అద్భుతంగా ప్రదర్శించి మొదటి బహుమతిని సాధించారు. ఆల్ ఇండియా హిందీ డ్రామా పోటీలో దక్షిణ మధ్య రైల్వే జోన్‌కు ప్రాతినిధ్యం వహిస్తుంది. సీనియర్ ప్యాసింజర్ రైలు డైరెక్టర్ ఎం.గోపాల కృష్ణ దర్శకత్వం వహించారు. ఏడిఆర్ ఎంలు వీజ ఎడ్విన్ (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్), శ్రీనివాస్‌రావు కొండ (ఆపరేషన్స్) హిందీ డ్రామాలో పాల్గొన్న రాజభాషా విభాగం, ఉద్యోగుల కృషిని అభినందించారు.

హామీలు అమలు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఆర్థికంగా, విద్యాపరంగా, ఉద్యోగ పరంగా, రాజకీయంగా ముదురాజ్‌లు ఎంతో వెనుకబడి ఉన్నారని,టిడిపి ఎన్నికల సమయంలో తమకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చప్పిడి కృష్ణమోహన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మా సామాజిక వర్గానికి రాజకీయంగా ఎటువంటి పదవులు లభించటం లేదని కనీసం ఒక్క జడ్పీటిసి కూడా లేరని అవేదన వ్యక్తం చేశారు.జగన్ ప్రభుత్వం ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారని కానీ నిధులు ఇవ్వలేదు కనీసం సరిగా గుర్తించలేదన్నారు.జగన్ కలసి అనేక సార్లు తమ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. ఎన్నికలు ముందు లోకేష్ కలిసి టీడీపీకి మద్దతు ఇచ్చామని, 55 నియోజకవర్గాల్లో తిరిగి ప్రచారం చేసి పార్టీ గెలుపుకు కారణమయ్యామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారుగా 15 లక్షల మంది ఉన్నామని తమకు ప్రాధాన్యత కల్పిస్తామని అనాడు హామీ ఇచ్చారని దానిని నిలబెట్టుకోవాలని కోరారు. టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు ఈనెల 26 నుంచి ప్రారంభమవుతుంది ప్రతి ముదిరాజులందరూ టిడిపి సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. టిడిపి అంటేనే బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తారని గతంలో ఎన్టీఆర్ కుడా నామినేటెడ్ పదవులు ఇచ్చారన్నారు. ఎంత ఎక్కువమంది టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకుంటే అప్పుడు టిడిపి పార్టీ మనల్ని గుర్తిస్తుందని దాంతో రాబోయే రోజుల్లో ముదిరాజ్ యువతకు అవకాశాలు కల్పించాలని కోరవచ్చు అన్నారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు జి.దుర్గారావు,ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పి శ్రీనివాసరావు, బోనం కేశవ శ్రీనివాస్,జలకం రాజారావు,వేమారెడ్డి వీరబాబు, పిట్టు వెంకటరామయ్య,జంధ్యాల సుబ్బారావు, పాల్గొన్నారు.

నేరనిర్ధారణలో ఎంతటివారినైనా ఉపేక్షించం : డీఎస్పీ

విశాలాంధ్ర-బంటుమిల్లి : నేరనిర్ధారణలో ఎంతటివారినైన ఉపేక్షించేది లేదని, వారు శిక్షార్హులేనని బందరు డిప్యూటీ సూపరిండెంట్ అఫ్ పోలీస్ ఎండీ అబ్దుల్ సుభాన్ అన్నారు. వార్షిక తనిఖీలలో భాగంగా శుక్రవారం బందరు డీఎస్పీ ఎండీ అబ్దుల్ సుభాన్ బంటుమిల్లి పోలీస్ స్టేషన్‌ను పరిశీలించి నేరపరిశోధన రికార్డులను పరిశీలించి కేసుల వివరాలను స్టేషన్ ఎస్సై గణేష్ కుమార్‌ను అడిగితెలుసుకున్నారు. ముందుగా స్టేషన్ సిబ్బంది గౌరవవందనాన్ని స్వీకరించారు. అనంతరం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో డీఎస్పీ ఎండీ అబ్దుల్ సుభాన్ మాట్లడుతూ బందరు సబ్ డివిజన్ పరిధిలో నేరాలు తగ్గాయని, ఎక్కడ కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగటానికి ఆస్కారం లేకుండా గ్రామాలలోని ప్రధాన కూడళ్ళలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సబ్ డివిజన్ పరిధిలో వున్న 9 పోలీస్టేషన్ల పరిధిలో 3 వేల 16 లొకేషన్లను గుర్తించామని, వాటిలో 8 వేల 66 సీసీ కెమెరాలను ఏర్పాటుచేయడానికి పోలీస్ ఉన్నతాధికారులకు అనుమతుల నిమిత్తమై సమాచారాన్ని పంపించడం జరిగిందన్నారు. వీటి ద్వారా ఎక్కడ దొంగతనాలు, ఘర్షణలు జరి గిన క్షణాలలో గుర్తించి నేరాలను అరికట్టే దిశగా చర్యలు చేపట్టే వీలుంటుందన్నారు. మచిలీపట్టణం టు నరసాపురం హైవే రహదారిపై జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు ప్రమాదకర పరిసరాలలో హెచ్చరిక బోర్డులను, ప్రధాన కూడళ్లవద్ద వాహన వేగాన్ని నియంత్రించేందుకు భారీ కేడ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ సమస్యకు పరిష్కారంగా భారీ వాహనాలను దారి మళ్లించి బైపాస్ రోడ్లు వెంబడి వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటు న్నామన్నారు. అలాగే గ్రామాలలో ఎక్కడైనా కోడిపందాలు, పేకాటలు ఆడిన, నిర్వహించిన వారు ఎంతటివారైనాసరే వారిని శిక్షార్హులుగా గుర్తించి వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. స్టేషన్ వార్షిక తనిఖీలలో పెడన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగేంద్ర ప్రసాద్, స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ గణేష్ కుమార్ పాల్గొన్నారు.

బీసీ కులగణన జరగాలి

బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు అంగడాల పూర్ణచంద్రరావు

విశాలాంధ్ర-నందిగామ : బీసీ కుల గణన వెంటనే నిర్వహించాలని బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు అంగడాల పూర్ణచంద్ర రావు అన్నారు శుక్రవారం స్థానిక బీసీ నాయకులు ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయవాడలో రాష్ట్రంలో వున్న అనేక బీసీ కుల సంఘాలు కలిసి సమావేశమై బీసీల ఉమ్మడి సమస్యల సాధన కొరకు ఒక సమన్వయ కమిటీ ఎన్నుకోవడం జరిగిందని, బీసీ సమన్వయ కమిటీ రాష్ట్రచైర్మన్‌గా ఆయనను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అలాగే బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా బీసీ రమణ, కో కన్వీనర్లుగా డి సూరిబాబు, కె. శ్రీరాములు,కె. నరసింహారావు, కదిరి రాము, పి.రామకృష్ణ, ఏ.రామచంద్రరావు, కరణం తిరుపతిరావు, మేక వెంకటేశ్వర్లు గౌడ్, ధరణికోట లక్ష్మి నారాయణ, మల్లవరపు సత్యనారా యణ, కోశాధికారిగా వరగాని ఏడు కొండలు, అధికార ప్రతినిధులుగా అంపావతుని గోవిందులను ఎన్నుకోవడం జరిగిందనీ తెలిపారు. ఈ కమిటీ కార్యనిర్వాహక సలహా దారులుగా పూర్వ డీజీపీ జె పూర్ణచంద్ర రావు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్‌రావు, ప్రముఖ హై కోర్టు న్యాయవాది వై కోటేశ్వరరావు(వైకె)లను ఎన్నుకోవడం జరిగిం దన్నారు. ఈ బీసీ సమన్వయ కమిటీ ప్రధానంగా "బీసీ కుల జన గణన "కొరకు ఉద్యమిస్తుంది. అలాగే, బీసీ ఎదుర్కొనే సమస్యలపై కూడా ఉద్యమించేందుకు సిద్ధం అవుతుందని కేశనశంకర్‌రావు, పూర్ణ చంద్ర

రావు తెలిపారు. ఈ కమిటీ రాజకీయాలకు అతీతంగా పనిచేస్తుందని, త్వరలో జిల్లా, నియోజకవర్గం కమిటీలను నియమించి బీసీ కుల జనగణన కొరకు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంగం రాష్ట్ర నాయకులు యరగొర్ల రామారావు యాదవ్, అన్నవరపు నాగమల్లేశ్వరరావు, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజు, రాష్ట్ర కార్యదర్శి కొదమల ప్రభుదాస్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మునిపల్లి బుజ్జికి మాతృ వియోగం

విశాలాంధ్ర-ఘంటసాల : ఘంటసాల మండలం పాప వినాశనం గ్రామ సర్పంచ్, జనసేన నేత మునిపల్లి బుజ్జి మాతృమూర్తి మునిపల్లి రాములమ్మ (80) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మధ్యాహ్నం మృతిచెందారు. ప్రజల సందర్శనార్థం పాప వినాశనంలోని వారి స్వగృహం నందు రాములమ్మ భౌతిక కాయాన్ని ఉంచారు.

సమాచారం తెలుసుకున్న వివిధ రాజకీయ పార్టీల నేతలు, కార్యకర్తలు రాములమ్మ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతి చెందిన రాములమ్మకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అంత్యక్రియలు రేపు అనగా శనివారం ఉదయం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

26న ఏపీ జీఎన్ఏ రాష్ట్ర బేరర్ల ఎన్నికలు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నర్సుల అసోసియేషన్(ఏపీ జీఎన్ఏ) ఎన్నికల్లో భాగంగా ఈనెల 26న ఏపీ జీఎన్ఏ రాష్ట్ర బేరర్ల ఎన్నికలు ఏపీ జీఎన్ఏ ఎన్నిక జరగనుందని ఎన్టీఆర్ జిల్లా కో-ఆపరేటివ్ అధికారి, ఏపీ జీఎన్ఏ ఎన్నికల నిర్వాహణాధికారి ఎస్.శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అసోసియేషన్ బైలాస్, ఏపీ సీఎస్ నిబంధనలు-2001 ప్రకారం అత్యంత పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 26న విజయవాడ ఎంజీ రోడ్డులోని రాఘవయ్య పార్కు సమీపం లోని కృష్ణాజిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్‌లో ఉదయం 7గంటలకు చేపట్టే రాష్ట్ర ఆఫీస్ బేర్ల ఎన్నిక ప్రక్రియకు సబంధి ంచిన సమాచారానికి ఎన్నికైన జిల్లా యూనిట్లు ఆఫీస్ బేరర్లు హాజరుకావాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి జారీ చేసిన ఒరిజినల్ డిక్లరేషన్ ఫారంతో పాటు ఫోటో గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని తెలిపారు.

తిరుపతమ్మ ఆలయంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్ద భక్తులకు తప్పని తిప్పలు సుదూర ప్రాంతాల నుంచి పిల్లాపాపలతో వచ్చిన భక్తులు ఆలయం వద్ద ఎక్కడ ఎటువంటి సేవలు అందుబాటులో ఉంటాయో తెలి యక భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారు .నిన్నటిదాకా సమాచార కేంద్రంలో చిన్న తీర్థం, పెద్ద తీర్థం, వాహన పూజలకు సంబంధించి టికెట్లు విక్రయించేవారు. శుక్రవారం అకస్మాత్తుగా దేవాలయం ముందు ఉన్న 200 రూపాయల అంతరాలయం దర్శనం టికెట్లు విక్రయించే కేంద్రానికి మార్చారు, కానీ ఎటువంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయక పోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఆలయ అధికారులు వెంటనే స్పందించి దేవాలయ పరిసరాల్లో పలుచోట్ల సంబంధిత సూచిక బోర్డులో ఏర్పాటు చేయాలని అమ్మ వారి ప్రాంగణంలో పలు రకాల వేలం పాటలు పాడి. భక్తుల వద్ద అధిక రేట్లు తీసుకుంటున్న వారి పై తగ్గ చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : వ్యవసాయ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కాబోతు ఈశ్వరరావు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సక్రమంగా అమలు చేయాలని, 200 రోజులు పనిదినాలు కల్పించి దినసరి వేతనం రూ.600లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నెల 28న దుగ్గిరాల పసుపు అసోసియేషన్ హాల్‌లో జరిగే జనరల్ బాడీ సమావేశానికి సంఘ నాయకులు, కార్యకర్తలు, వ్యవసాయ ఉపాధి కార్మికులు హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు తన్నీరు ప్రభుదాస్ మాట్లాడుతూ గ్రామీణ కష్టజీవుల హక్కుల సాధన కోసం, ఇళ్ల స్థలాల కోసం, సామాజిక పెన్షన్ల కోసం కార్మిక సంఘం నిరంతరం పోరాడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ప్రత్తిపాడు నియోజకవర్గ కార్యదర్శి రామిశెట్టి అదేశ్వరరావు, కార్మిక సంఘ నాయకులు సత్యానందం, పార్టీ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థిని మృతి పట్ల ఏఐఎస్ఎఫ్ ఆందోళన

విశాలాంధ్ర-చిలకలూరిపేట: చిలకలూరిపేటకు చెందిన విద్యార్థిని కరణం పద్మసుధ మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. గుంటూరు నగరంలోని రెడ్డిపాలెం శ్రీ చైతన్య పాఠశాలలో మంగళవారం రాత్రి చిలకలూరిపేటకు చెందిన కరణం పద్మసుధ అనే ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని అనుమానస్పదంగా మృతి చెందటం పట్ల చిలకలూరిపేట నియోజకవర్గం ఏఐఎస్ఎఫ్ నాయకులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థిని మృతి పట్ల నివాళులర్పంచారు. ఆమె మృతిపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వ విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ ఘటనపై స్పందించాలని నాయకులు డిమాండ్ చేశారు. శ్రీ చైతన్య పాఠశాల బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, పాఠశాల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని కోరుతూ చిలకలూరిపేట నియోజకవర్గ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం తాసిల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ మస్తాన్‌వలికి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐ ఎస్ఎఫ్ కార్యదర్శి మేకపోతుల నాగేశ్వరరావు, అధ్యక్షులు మెగావత్ సాయి నాయక్‌లు మాట్లాడుతూ సోమవారం లోపు నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించకపోతే చిలకలూరిపేటలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని విద్యార్థిని మృతికి కారకులైన శ్రీ చైతన్య టెక్నో స్కూల్ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, స్కూలు గుర్తింపును కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు మధు, షేక్ యాసిన్, హేమంత్, నాయుడు సాయి, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ ఇన్చార్జ్ బొంతా భగత్ సింగ్, సిపిఐ నాయకులు ఆరాధ్యుల రామకృష్ణ, తన్నీరు వెంకటేశ్వర్లు, వివిధ కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవ తోనే ఉద్యోగులకు గుర్తింపు

విశాలాంధ్ర -పమిడిముక్కల: ప్రతి ఉద్యోగి ప్రజాసేవ లో తృప్తి, నలుగురిలో గుర్తింపు వస్తుందని మండవ సోమ విద్యాధర్ అన్నారు. శుక్రవారం బదలీ ఐన కపిలేశ్వరపురం పంచాయతీ కార్యాలయ సిబ్బందిని పంచాయతీ పాలకవర్గం ఘనంగా సన్మానించారు. కపిలేశ్వర పురంలో ఉద్యోగ బాధ్యతలు తీసుకున్న తరువాత సిబ్బంది పాలకవర్గం పూర్తిగా సహకరించారని అలాగే మండల అధికారుల సహకారం మరువ లేనిదన్నారు.

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎస్‌వీఎస్.చలం, బుద్దే రాజా

విశాలాంధ్ర-విజయవాడ: విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడుగా ఎస్‌వీఎస్ చలం, ప్రధాన కార్యదర్శిగా బుద్దె రాజా ఎన్నికైనట్లు మున్సి పల్ వర్కర్స్ యూనియన్ ఇంచార్జ్ జి.కోటేశ్వరరావు వెల్లడిరచారు. ఈ మేరకు స్థానిక దాసరి భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్టోబరు 24వ తేదిన విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ 12వ మహాసభ జరిగిందని తెలిపారు. ఈ మహాసభలో పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు, సంక్షేమం గురించి చర్చించినట్లు చెప్పారు. పారిశుద్ధ్య కార్మికులకు సమాన పనికి సమాన వేతనంతో కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలన్నారు. బుడమేరు ముంపు సమయంలో పారిశుద్ధ్య కార్మికులు చేసిన కృషికి ఫలితంగా ఒక్క నెల జీతం బోనస్‌గా ఇవ్వాలన్నారు. పెరుగుతున్న నగర విస్తరణ, జనాభాకి అనుగుణంగా నూతన కార్మికులను తీసుకుకోవాలన్నారు. ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డ్వాక్రా, సీఎంఈవై కార్మికుల పదవీవిరమణ వయస్సును శాశ్వత కార్మికుల మాదిరిగా కార్మికుల మాదిరిగా 62 సంవత్సరాలు వరకు పెంచాలని కోరారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాల న్నారు. ఈ సందర్భంగా విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్‌కి 34 మందితో నూతన కమిటీని ఏక్రగీవంగా ఎన్నుకోవటం జరిగింద న్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు కేఆర్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావులతో పాటు నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు. విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కమిటీ: గౌరవ అధ్యక్షులుగా జక్కి జేమ్స్ అధ్యక్షుడుగా ఎస్వీఎస్ చలం, ఉపాధ్యక్షులుగా భూపతి లీలా ప్రసాద్, కొండా వెంకటేశ్వరరావు, దళాయి యేసు, నీలపు భారతి, నారాయణమ్మ, పద్మ, ప్రధాన కార్యదర్శిగా బుద్దె రాజా, సహాయ కార్యదర్శులుగా తుపాకుల ప్రతాప్ కుమార్, పోలవరపు రమణమ్మ, తుపాకుల నాగమణి, బొబ్బిలి రమణమ్మ బంకా విజయకుమార్, కోశాధికారిగా తుపాకుల నాగేశ్వరరావులతో పాటు మరో 20 మంది సభ్యులు ఉన్నారు.

మహిళలు హస్తకళలను ఆసక్తిగా నేర్చుకోవాలి : కలెక్టర్

జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : బందరు మండలం చిన్నాపురం గ్రామంలో ఎస్టీ కాలనీ కమ్యూనిటీ హాల్లో ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లేపాక్షి హస్త కళలు సహకారంతో వాటర్ హయసింత్ కళలో గ్రామీణ మహిళలకు శుక్రవారం నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. గ్రామీణ ప్రజల జీవనొపాదులను మెరుగుపరచేందుకు హస్త కళలు దోహదం చేస్తాయని, వాటర్ హయసింత్ (గుర్రపు డెక్క) కళ పర్యావరణానికి అనుకూలమైందని, ఈ కళను ఆశక్తిగా నేర్చుకుని పొరుగుగ్రామాల మహిళలకు నేర్పించాలని, జీవనోపాది మెరుగుపరచుకోవాని జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ శిక్షణ పొందే మహిళలకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాను బాధ్యతలు చేపట్టిన కొత్తలో ఈ ప్రాంతంలో గుర్రపు డెక్క, కిక్కీసీ, తూటికాడ వంటి వాటితో కాలువలు, డ్రైనేజీలు నిండిపోయి, నీటి ప్రవాహానికి అవరోధంగా మారి, రైతులకు ఇబ్బందికరంగా మారిందని, దీనిని తొలగించడానికి కోట్లాది రూపాయల వ్యయం చేయవలసిన పరిస్థితుల్లో దీన్ని ఏవిదంగా వినియోగించవచ్చని ఆలోచించి, నిపుణులతో చర్చించి, కళాకృతుల తయారీలో వినియోగించవచ్చని తెలిసికొని ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. లేపాక్షి హస్తకళల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం విశ్వ శిక్షణ కార్యక్రమం గురించి వివరిస్తూ రాష్ట్ర చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె. సునీత, లేపాక్షి ఎండి. బాలసుబ్రహ్మణ్యం రెడ్డిల ఆదేశాల మేరకు వాటర్ హయసింత్ క్రాఫ్ట్‌ను ప్రోత్సహించడానికి 2 బ్యాచ్‌లలో 20 మంది చొప్పున 40 మంది కళాకారులకు 4 నెలల పాటు శిక్షణ ఇచ్చేందుకు ఒక ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో హ్యాండీక్రాఫ్స్ సర్వీస్ సెంటర్ విజయవాడ కేంద్రం సహాయ సంచాలకులు అపర్ణ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎక్కువగా దొరికే వృధాగా పారేసే గుర్రపుడెక్కను వినియోగించి బుట్టలు, బ్యాగులు వంటి హస్తకళలు, కళాకృతులు తయారీలో లేపాక్షి సహకారంతో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎంపీపి కాగిత వెంకటేశ్వరరావు మాట్లాడుతూ హస్తకళల పైలెట్ ప్రాజెక్టుగా చిన్నాపురంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుటకు ముందుకురావడం సంతోషదాయకమని అన్నారు. ఈ ప్రాంత మహిళలు ఉపాది కోసం ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్లో పనిచేయడానికి ఎంతో దూరం వెళుతున్నారని, స్థానికంగా హస్తకళల్లో శిక్షణ ఇవ్వడం ద్వారా వారి ఉపాది మెరుగుపడుతుందన్నారు. ఇందుకోసం కళాభవనం నిర్మిస్తే బాగుంటుందని సూచించారు.

బాణాసంచా విక్రయాలలో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలి : జాయింట్ కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర-నరసరావుపేట: దీపావళి పండుగ సందర్భంగా ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా అన్ని జాగ్రత్తలు పాటిస్తూ ప్రజలందరూ ఆనందంగా, ఆహ్లాదకరంగా జరుపుకునేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ అధికారులను ఆదేశించారు. బాణసంచా స్టాళ్ల అనుమతులు, భద్రతా చర్యలు, నిబంధనల పాటింపు.. తదితర అంశాలపై జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి డిఆర్వో, ఆర్డీవోలు, సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలు, అన్ని రకాల భద్రత చర్యలను తప్పక పాటిస్తూ సంప్రదాయ పండుగను సంతోషంగా నిర్వహించుకునేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన విధివిధానాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఏ ఒక్కరూ ఒక్క బాణసంచా దుకాణం నిర్వహించకూడదన్నారు. నిబంధనలను ఉల్లంఘించే షాపులను సీజ్ చేయాలన్నారు. బాణసంచా విక్రయకేంద్రాల నిర్వాహకులు నిబంధనలను తప్పక పాటించాలని ఎస్పీ సూచించారు. సమావేశంలో ఆర్డీఓలు, జిల్లా చీఫ్ ఫైర్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

73.72 లక్షల విదేశీ సిగరెట్ స్టిక్‌లు ధ్వంసం

– కస్టమ్స్, జీఎస్టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్మగ్లింగ్ కేసుల్లో పట్టుబడిన 73.71 లక్షల విదేశీ సిగరెట్ స్టిక్కులను ధ్వంసం చేసినట్లు ఏపీ కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి తెలిపారు. పల్నాడు జిల్లా, యడ్లపాడు మండలంలోని జిందాల్ వేస్ట్ ఎనర్జీ ప్లాంట్‌లో సిగరెట్లను కాల్చి బూడిద చేసే కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ తమ అధికారులు పట్టుకున్న విదేశీ సిగరెట్లను స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా నాశనం చేసినట్లు తెలిపారు. జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ వారి సహకారంతో సిగరెట్ లను ధ్వంసం చేశామన్నారు. అన్ని అనుమతులతో, పర్యావరణానికి హాని కలగకుండా కార్యక్రమాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. ధ్వంసం చేసిన వాటిలో పారిస్, డరమ్ బ్లాక్ వంటి వివిధ చౌకబారు బ్రాండ్ సిగరెట్లు ఉన్నాయని, కస్టమ్స్ చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా ఈ సిగరెట్లు భారతదేశంలోకి అక్రమంగా దిగుమతి చేయబడ్డాయన్నారు. ఈ స్మగుల్డ్ సిగరెట్లు మార్కెట్‌లో విక్రయించడం చట్టరీత్యా నేరమని, ప్రజారోగ్యానికి హాని కలిగించే నాసిరకంతో కూడుకున్న ఇటువంటి సిగరెట్లు అక్రమ రవాణాపై చర్యలు చేపడతామన్నారు. డీఆర్ఐ, డీసీ సాహస సూర్య, కస్టమ్స్ అడిషనల్ కమిషనర్ కాకరాల ప్రశాంత్ కుమార్, ఏసీ అబ్దుల్ అజీమ్, కస్టమ్స్ సూపరింటెండెంట్లు కిషోర్, అధికారులు పాల్గొన్నారు.

దేశ వ్యాపారాభివృద్ధిలో జైనుల పాత్ర అమోఘం : ఎంపీ పురందేశ్వరి

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట: భారత దేశ వ్యాపారాభివృద్ధిలో జైనుల పాత్ర ఎంతో కీలకమని ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. జైనుల వ్యాపార అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కూడా సహకారం అందిస్తుందని ఆమె అన్నారు. జైనుల సంఘాలకు చెందిన జీతో (జైన్ ఇంటర్నేషనల్ (ట్రేడ్ ఆర్గనైజేషన్) విజయవాడ చాప్టర్ ప్రధాన విభాగంతో పాటుగా మహిళ, యువజన నూతన కార్యవర్గాల ప్రమాణ స్వీకార మహోత్సవం బందర్‌రోడ్డులోని శేషసాయి కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేవకు మారుపేరు జైనులు అని అన్నారు. జైనులు స్వతహాగా సేవా గుణం కలవారని చెప్పారు. దేశంలో వ్యాపార అభివృద్ధిలో జైనుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. జైనులు దేశంలో వ్యాపార రంగంలో చాలా ముందంజలో ఉన్నారన్నారు. జైనులు తమతో పాటు మిగి లిన వారు కూడా వ్యాపార రంగంలో అభివృద్ధి సాధించా లని ఆకాంక్షిస్తుంటారని చెప్పారు. రాజమండ్రిలో తన గెలుపు విషయంలో జైనుల సహకారం మరువలేనిదన్నారు. అక్షరాస్యతలో 99 శాతం జైనులు ఉన్నారని, బాలికలను చదివించి అన్ని రంగాల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. నూతన కమిటీ మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. వ్యాపార అభివృద్ధిలో తోటి వారికి సలహాలు సూచనలు అందించాలని ఆమె పేర్కొన్నారు. జీతో ఎపెక్స్ ఛైర్మన్ పృధ్వీరాజ్ కొఠారి, అధ్యక్షులు విజయభండారి మాట్లాడుతూ జైనులు కేవలం వ్యాపారమే కాకుండా సామాజిక సేవా రంగంలోనూ ముందు ఉన్నారని చెప్పారు. జైనుల వికాసంతో పాటుగా సామాజిక వికాసానికి జీతో పాటుపడుతుందని వివరించారు. విజయవాడలో బాధ్యతలు స్వీకరించిన నూతన కార్యవర్గం మరిన్ని కార్యక్రమాలతో ముందుకు దూసుకుపోవాలని సూచించారు.జీతో విజయవాడ అధ్యక్షులు కమలేష్ ఫోలాముత్తా, కార్యదర్శి ప్రవీణ్‌రాంకా మాట్లాడుతూ జీతో నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరిస్తు ఒదన్నారు. జైనులు మూడు అంశాలపై ఉంటారని చెప్పారు. సేవా, చదువు, వ్యాపారాభి వృద్ధి ఈ మూడు అంశాలపై జైనులు పనిచేస్తుంటారని తెలిపారు. జైన్ల వ్యాపార అభివృద్ధికి జీతో ఎంతగానో సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దినేష్‌జైన్, రాకేష్‌జైన్, ముఖ్య కార్యదర్శి మనీష్‌జైన్, కార్యదర్శులు ప్రవీణ్‌రాంకా, మనీష్‌మంగ్‌లాల్‌జైన్, కోశాధికారి కుందనమల్ గాంధీ పాల్గొన్నారు.

సామ్‌సంగ్ హెల్త్ నుంచి మెడికేషన్స్ ట్రాకింగ్ ఫీచర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వినియోగదారులు తమ ఆరోగ్యాన్ని మరింత సమగ్రంగా నిర్వహించడంలో సహాయ పడటానికి వీలుగా సామ్‌సంగ్ హెల్త్ యాప్‌నకు మెడికేషన్స్ ట్రాకింగ్ ఫీచర్1ని జోడించినట్లు భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్‌అయిన సామ్‌సంగ్ ప్రకటించింది. ఈ ఫీచర్ వినియోగదారులకు వారికి సిఫారసు చేయబడిన లేదా ఓవర్ ది కౌంటర్ మందుల విధానాన్ని ట్రాక్ చేయడానికి వీలు కల్పించడమే కాకుండా ముఖ్యమైన వైద్య సమాచారం, చిట్కాలను కూడా అందిస్తుంది.రక్తపోటు, మధు మేహం, పిసిఒఎస్, పిసిఓడి, సకాలంలో మోతాదులు అవసరమయ్యే ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించి చికిత్సల్లో ఉన్న వారికి మందులకు కట్టు బడి ఉండే స్థిరత్వాన్ని ట్రాక్ చేయడంలో ఈ ఫీచర్ సహాయపడుతుంది. సామ్ సంగ్ హెల్త్ యాప్‌లో మెడికేషన్స్ ఫీచర్‌ను జోడించడంతో, వినియోగదా రులు తమ మందులను మరింత సౌకర్యవంతంగా నిర్వహించగలరని నోయి డాలోని సామ్‌సంగ్‌రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ మేనేజింగ్ డైరెక్టర్ క్యుంగ్యున్ రూ పేర్కొన్నారు.

బాదం పప్పులతో దీపావళి వేడుకలను ఆరోగ్యవంతంగా మలుచుకోండి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దీపకాంతుల పండుగ దీపావళి వేడుకల సమయంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, బరువు పెరగడం, రక్తంలో చక్కెర పెరుగుదలను నివారించడానికి ఈ రుచుల స్వీకరణ పట్ల జాగ్రత్త వహించడం చాలా అవసరం. బాదం వంటి పోషకమైన ఎంపికలను చేసుకోవటం ఆరోగ్యంపై రాజీ పడకుండా పండుగలను ఆస్వాదించడానికి సమర్థవంతమైన మార్గం. బాదంపప్పులో ప్రొటీన్, కాల్షియం, జింక్, డైటరీ ఫైబర్, మెగ్నీషియం వంటి 15 ముఖ్యమైన పోషకాలు, విటమిన్ ఇ ఉన్నాయి. వాటిలోని అధిక ఫైబర్, ప్రొటీన్ ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయపడతాయి. ప్రతి రోజూ ఒక గుప్పెడు బాదంపప్పులను తీసుకోవడం వల్ల అవి కార్బోహైడ్రేట్ ఆహారాల ప్రభావాన్ని తగ్గించడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి.

27న డయాబ్ ఎండో కాన్ 2024

- ఆధునిక చికిత్సలు, నవీన ఆవిష్కరణలపై వైద్య ప్రముఖుల ప్రసంగాలు
- ప్రఖ్యాత ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ కృష్ణ శేషాద్రికి గోల్డ్ మెడల్ ప్రదానం
- ఆలస్యంగా వెలుగు చూసిన వైనం
- యలమంచి డయాబెటిస్ రీసెర్చ్ ఫౌండేషన్ ఛైర్మన్ డా. యలమంచి సదాశివరావు
- డయాబ్ ఎండోకాన్ 2024 బ్రోచర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈనెల 27వ తేదీ ఆదివారం నాడు డయాబ్ ఎండో కాన్ 2024 వైద్య సదస్సును నిర్వహిస్తున్నట్లు యలమంచి డయాబెటిస్ రీసెర్చ్ ఫౌండేషన్ ఛైర్మన్, ప్రఖ్యాత మధుమేహ వైద్య నిపుణులు డాక్టర్ యలమంచి సదాశివరావు తెలిపారు. సూర్యారావుపేటలోని వైడీఆర్‌ఎఫ్ రీసెర్చ్ సెంటర్ నందు శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నగరంలోని జీఆర్టీ గ్రాండ్ హోటల్ నందు ఈ సదస్సు జరుగుతుందని చెప్పారు. యలమంచి డయాబెటిస్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా డయాబెటిస్ సదస్సు నిర్వహిస్తున్నామని, ఎండోక్రైనాలజీ విభాగాన్ని కూడా జతచేసి, ఈ ఏడాది డయాబ్ ఎండో కాన్ 2024కు రూపకల్పన చేశామని అన్నారు. ఈ సదస్సులో 25 మంది నిష్ణాతులైన వైద్య ప్రముఖులు వివిధ అంశాలపై ప్రసంగిస్తారని, మొత్తం 500 మందికి పైగా వైద్యులు హాజరవుతారని పేర్కొన్నారు. ఎండోక్రైనాలజీ, డయాబెటిస్ విభాగాలకు సంబంధించిన ఆధునిక చికిత్సలు, నవీన ఆవిష్కరణల గురించి తెలుసుకునేందుకు ఈ సదస్సు చక్కటి వేదికగా ఉంటుందని అన్నారు. మధుమేహ వ్యాధి చికిత్సల్లో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయని, ఆధునిక చికిత్సా విధానాలపై అధ్యయనం చేసేందుకు, తద్వారా ప్రజలకు మెరుగైన చికిత్సలు అందించేందుకు ఈ సదస్సు ఉపయుక్తంగా ఉంటుందని వివరించారు. వైద్య చికిత్సలు, పరిశోధనా రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న వారికి ప్రతి ఏటా బంగారు పతకాన్ని ప్రదానం చేస్తూ వస్తున్నామని, ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ కృష్ణ శేషాద్రికి ఈ ఏడాది గోల్డ్ మెడల్ ప్రదానం చేయనున్నట్లు తెలియజేశారు. మధుమేహ వ్యాధి చికిత్సా పద్ధతులు పూర్తిగా ఆధునికతను సంతరించుకున్నాయని, నియంత్రణలో శరీర బరువును అదుపులో ఉంచుకోవడం కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. ప్రీ డయాబెటిస్ దశలోనే తగు జాగ్రత్తలు పాటిస్తే మధుమేహం ముప్పు నుండి తప్పించుకోవచ్చని సూచించారు. టైప్-1 డయాబెటిస్ ను అడ్డుకోవడానికి నూతన ఔషధాలు అందుబాటులోకి వచ్చాయని, శరీర బరువును అదుపులో ఉంచుకోవడం, జీవన విధానాల్లో మార్పులు, సరైన చికిత్సలు తీసుకోవడం ద్వారా మధుమేహ వ్యాధిని తిప్పికొట్టవచ్చని వెల్లడించారు. మధుమేహ వ్యాధి తీవ్రంగా ఉండటం వల్ల గుండెపోటు వంటి అనేక ప్రాణాంతక సమస్యలకు దారితీస్తోందని అన్నారు. మధుమేహం, ఎండోక్రైనాలజీ విభాగాలకు సంబంధించిన అనేక అంశాలపై ఈ సదస్సులో విస్తృత చర్చ జరుగు తుందని తెలిపారు. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ వారు రెండు సీఎంఈ క్రెడిట్స్ అందిస్తున్నట్లు డాక్టర్ సదాశివ రావు చెప్పారు. 2002లో యలమంచి డయా బెటిస్ రీసెర్చ్ ఫౌండేషన్ స్థాపించామని, నాటి నుండి అనేక అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలను నిర్వహిస్తూ వస్తున్నామని డాక్టర్ సదాశివరావు తెలియజేశారు. డయాబ్ ఎండో కాన్ 2024 బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో వైడీఆర్ఎఫ్ ట్రస్టీ డాక్టర్ హిమన యలమంచి, సెక్రెటరీ డాక్టర్ ఐశ్వర్య యలమంచి, జాయింట్ సెక్రెటరీ అమూల్య యలమంచి పాల్గొన్నారు.

27న జీ తెలుగులో డబుల్ ఇస్మార్ట్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: జీ తెలుగు ఈ వారం మరో కొత్త సినిమాతో వచ్చేస్తోంది. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, కావ్య థాపర్ జంటగా నటించిన మాస్‌ఎంటర్టైనర్ 'డబుల్ ఇస్మార్ట్' సినిమాను ఈ వారం వరల్డ్ టెలివిజన్‌ప్రీమియర్‌గా అందిస్తోందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. అద్భుతమైన కథ, కథనంతో పాటు పూరీ జగన్నాథ్ డైరెక్షన్, రామ్ నట విశ్వరూపం తో డబుల్ ఇస్మార్ట్, ఈ నెల27న సాయంత్రం 6 గంట లకు, మీ జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు. పూరీజగన్నాథ్ దర్శ కత్వం వహించిన ఈ సినిమా కథ అంతర్జాతీయ మాఫియా డాన్ బిగ్ బుల్ (సంజయ్ దత్) చుట్టూ తిరుగుతుందన్నారు. అతని జ్ఞాపకశక్తిని మరొకరి మెదడుకు బదిలీ చేయడం వల్ల అతను అమరుడవుతాడని ఒక శాస్త్రవేత్త సూచించడంతో అందుకు సరిపోయే వ్యక్తి కోసం అన్వేషణ మొదల వుతుంద న్నారు. ఆ అన్వేషణలో హైదరాబాద్ లోని శంకర్ (రామ్ పోతినేని) సరైన వ్యక్తిగా గుర్తించడంతో బిగ్‌బుల్ మెమరీ ట్రాన్స్ ఫర్ జరుగు తుంద న్నారు. ఆ తర్వాత ఏం జరుగుతుందనే విషయం తెలియాలంటే జీ తెలుగు లో ప్రసారమయ్యే డబుల్ ఇస్మార్ట్ సినిమా చూడాల్సిందన్నారు. రామ్ పోతినేని, కావ్య థాపర్ జంటగా నటించిన ఈ సినిమాలో సంజయ్ దత్, గెటప్ శ్రీను, అలీ, షాయాజీ షిండే, ఝాన్సీ వంటి నటులు కీలక పాత్రలు పోషించార న్నారు. యాక్షన్, కామెడీ, థ్రిల్లింగ్ కాన్సెప్ట్తో రూపొందిన ఈ మాస్ ఎంటైనర్‌నీ జీ తెలుగు వేదికగా 27న మీరు తప్పకుండా చూడాలన్నారు.

నేటి నుంచి నున్నలో స్కూల్ గేమ్స్ సైక్లింగ్

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్: విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఈ నెల 26, 27 తేదీలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జీ ఎఫ్ ఐ) అంతర్ జిల్లా స్థాయి అండర్ 14, 17, 19 బాలుర, బాలికల సైక్లింగ్ పోటీలు నిర్వహించను న్నట్లు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వజ్రాల భూపాల్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని మొత్తం 26 జిల్లాల నుంచి సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలు జాతీయ రహదారిపై నున్న నుంచి అంబాపురం వరకు జరుగుతాయన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. స్కూల్ గేమ్స్ ఎన్టీఆర్ జిల్లా పర్యవేక్షణలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

యువకుడి పై బీరు సీసాతో దాడి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విజయవాడ గొల్లపూడిలో పట్టపగలు కలకలం రేపింది. యువ కుడి పై బీరు సీసాతో మరో యుకుడు దాడికి పాల్పడ్డాడు. గొల్లపూడి ప్రజలు భయందోళనలకు గురైయ్యారు. ప్రేమ వ్యవహారమే ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తుంది. గొల్లపూడికి చెందిన ప్రియ(20) భవానీపురంకు చెందిన గద్దం సాయి చరణ్(25)లకు రెండేళ్లు పరిచయం ఉంది. అయితే ఇటీవల కాలంలో ప్రియ, సాయి చరణ్ పై ఫోక్సో కేసు పెట్టింది. అప్పటి నుంచి ఇద్దరు విడిపోయారు. అదే ప్రాంతానికి చెందిన గోవిందుతో ప్రియ సన్నిహితంగా ఉంది. గొల్లపూడి కట్ట వద్ద మాజీ ప్రియుడు సాయిచరణ్, ప్రియలు మాట్లాడుతుండంగా గోవిందు ఒక్కసారిగా వచ్చి బీరు సీసాతో సాయి చరణ్ తల్ల పై దాడి చేసి, గొంతులో పొడిచాడు. అక్కడి నుంచి గొల్లపూడి వన్‌సెంటర్ వరకు వచ్చి దాడికి పాల్ప డ్డాడు. సాయి చరణ్‌కు తీవ్రగాయాలైయ్యాయి. ఘటన స్థలానికి చేరుకున్న భవానీపురం పోలీసులు వివరాలను సేకరించారు. రక్తపు గాయాలైన యువ కుడిని ఆస్పత్రికి తరలించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తు న్నారు. గాయపడిన యువకుడు గంజాయి సభ్యుడిగా అనుమానిస్తున్నారు.

నాట్యాచార్యులు కాజకు ఘన సన్మానం

విశాలాంధ్ర విజయవాడ కల్చరల్ : దేశం గర్వించదగిన నాట్యాచార్యులు డాక్టర్ కాజ వెంకట సుబ్రహ్మణ్యంకు శుక్రవారం సాయంత్రం హనుమంత రాయ గ్రంథాలయం కళావేదికపై శ్రీ వాగ్దేవి కూచిపూడి నృత్యాలయ ఘన సన్మానం చేసింది. గురు సత్కారంగా జరిగిన ఈ సన్మాన కార్యక్రమ లో సభాధ్యక్షునిగా ప్రముఖ నాట్యాచార్యులు ఘంటసాల పవన్ కుమార్ వ్యవహరించగా జ్యోతి ప్రజ్వలన తటవర్తి సూర్యనారాయణ చేశారు. ముఖ్యఅతిథిగా సుప్రసిద్ధ కూచిపూడి నాట్యాచార్యులు వేదాంతం రాధేశ్యామ్, మాగులూరి త్రినాథాచారి తదితరులు పాల్గొని డాక్టర్ కాజ వెంకట సుబ్రహ్మణ్యం నాట్య ప్రతిభ గూర్చి ప్రసంగించారు. అనంతరం శ్రీ వాగ్దేవి కూచిపూడి నృత్యాలయ వ్యవస్థాపకులు ప్రముఖ నాట్యాచార్యులు సప్పా శివకుమార్ శిశు బృందం జతి స్వరం, ఆనందతాండవం, మూషిక వాహన వంటి అంశాలను రమణీయంగా ప్రదర్శించి అభినందనలందుకున్నారు.

నాలుగో రోజు కొనసాగుతున్న ఇంటర్నేషనల్ ఫీడ్ రేటింగ్ చెస్ పోటీలు

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్ : ఇంటర్నేషనల్ ఫిడే రేటింగ్ చెస్ ఫెస్టివల్-2024 లో నాలుగవ రోజున ఎనిమిదో రౌండు పోటీలను విజయవాడ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ అజీజ్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం ఎం పని కుమార్ , సంయుక్త కార్యదర్శి మందుల రాజీవ్ , రోటరీ క్లబ్ మిడ్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ నందూరి త్రినాథ్ , ఐకాన్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ రాజేంద్ర తదితరులు మొదటి ఎత్తు ప్రారంభించారు. మూడు దేశాల నుండి క్లాసికల్ ఓపెన్ విభాగంలో 500 మంది పైగా క్రీడాకారులు మంది పైగా క్రీడాకారులు పాల్గొనటం చాలా ఆనందంగా ఉందని , పోటీలకు సంబంధించిన అన్ని సదుపాయాలు బాగా జరుగుతున్నాయని విజయవాడ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ అజీజ్ తెలిపారు. క్రీడాకారులకు ఉపయోగపడే ఇలాంటి టోర్నమెంట్లను భవిష్యత్తులో మరిన్ని నిర్వహించడానికి కావలసిన చర్యలు దిశగా ఆంధ్ర చెస్ అసోసియేషన్ కృషి చేస్తోందని ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్ఎం ఫణి కుమార్ , చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జ్వాలాముఖి, సంయుక్త కార్యదర్శి మందుల రాజీవ్ తెలిపారు. ఎనిమిదవ రౌండ్లో టాప్-1 బోర్డులో పశ్చిమ బెంగాల్ కు చెందిన ఇంటర్నేషనల్ మాస్టర్ కౌత్సవ్ కుండు (6.5 పాయింట్లు) తెల్ల పావులతో, ఇంటర్నేషనల్ మాస్టర్ నీలాష్ సాహా (7 పాయింట్లు) నల్ల పావులతో పోటీ పడగా దాదాపుగా నాలుగు గంటల పాటు ఆసక్తికరంగా సాగి చివరికి డ్రా గా ముగిసింది. దీంతో ఇంటర్నేషనల్ మాస్టర్ నీలాష్ సాహా 7.5/8 పాయింట్లతో తన అగ్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు అని టోర్నమెంట్ కన్వీనర్ షేక్ ఖాసిం, టోర్నమెంట్ డైరెక్టర్ విత్తనల కుమార్, డిప్యూటీ చీఫ్ ఆర్బిటర్ అమ్మినేని ఉదయ్ కుమార్ నాయుడు తెలిపారు.

ప్రపంచ పోటీల్లో పాల్గొనేందుకు చేయూతనివ్వండి

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : ఇంటర్నేషనల్ కిక్‌బాక్సర్ యాశ్విన్ కోటి నాగబాబు విజయవాడలోని శాప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడునీ కలిసి వరల్డ్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొనేందుకు చేయూతనివ్వమని కోరారు. ఈనెల 3వ తేదీ నుంచి 16వ తేదీ వరకూ హెల్డెట్ కాంబోడియా దేశంలో జరిగిన ఏషియన్ కిక్‌బాక్సింగ్ ఛాంపియన్షిప్ సీనియర్ పోటీల్లో విజేతగా నిలిచిన మెడల్స్ గురించి శాప్ ఛైర్మన్కి వివరించారు. అలాగే త్వరలో జరిగే వరల్డ్ కిక్‌బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొనేందుకు ఆర్థికంగా తనకు చేయూత అవసరమని, పోటీలు జరిగే దేశానికి వెళ్లేందుకు భారీగా ఖర్చవుతుందని వివరించారు. దీనిపై శాప్ ఛైర్మన్ బదులిస్తూ వరల్డ్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొనేందుకు కావాల్సిన ఆర్థిక ప్రోత్సాహకాన్ని శాప్ ద్వారా కానీ, స్పాన్సర్షిప్ ద్వారా కానీ అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం కూడా క్రీడాకారులను ప్రోత్సహిం చేందుకు అనేక విధాలుగా చర్యలు తీసుకుంటుంద న్నారు. కిక్‌బాక్సర్ కోటి నాగబాబును శాప్ ఛైర్మన్ అభినందించారు.

27న ఎన్.ఎస్.ఎం. పబ్లిక్ స్కూల్‌లో ‘ కెరీర్ ఫెయిర్ ’

విశాలాంధ్ర- విజయవాడ లబ్బీపేట: ఎన్.ఎస్.ఎం. ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన పటమటలోని పాఠశాల ప్రాంగణంనందు ‘ కెరీర్ ఫెయిర్ ’ ను నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. కెరీర్ ఫెయిర్ 27వ తేది ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగు తుందని తెలిపారు. 10 నుండి 12 తరగతుల విద్యార్థులు,వారి తల్లి దండ్రులతో వచ్చి ఉన్నత విద్యావకాశాలు వివిధ విశ్వవిద్యాలయాల్లో అందిస్తున్న కోర్సులు గురించి తెలుసుకోవచ్చని తెలిపారు. ఈకెరీర్ ఫెయిర్‌లో దేశంలోని ప్రముఖ 36 విశ్వవిద్యాలయాల నుండి ప్రతి నిధులు పాల్గొని తమ విద్యా సంస్థల్లో అనుసరిస్తున్న కోర్సులు, ఉపాధి అవకాశాలు గురించి తెలియచేస్తారన్నారు. ఎన్.ఎస్.ఎం. ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ పాలు సామాజిక, సేవా కార్యక్రమాలతోపాటు విద్యా ర్థులకు ఉపయుక్తంగా ఉండే విధంగా కెరీర్ ఫెయిర్‌ను కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు.

మొవ్వలో ప్రారంభమైన"జాతీయ పశుగణన"

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలం లో నాలుగు నెలల పాటు నిర్వహించే “21వఅఖిల భారత పశు గణన” కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం మొవ్వ మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షుడు లింగమనేని రామలింగేశ్వర రావు పర్యవేక్షణలో లాంఛనంగా ప్రారంభమైంది. అతిథిగా హాజరైన తాలూకా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్.ఎస్.వి. దివాకర్ మాట్లాడుతూ గ్రామాలలో వివ రాలు సేకరించే సిబ్బంది నిష్పక్షపాతంగా పశుగణన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వ లక్ష్యానికి సహకరిం చాలని సూచిం చారు. మండలంలోని 21 గ్రామాలలో గల కుటుంబాలను సర్వే చేసి గేదెలు, ఆవులు, కోళ్లు, గొర్రెలు, మేకలు, పందులు, కుక్కలు తదితర పది రకాల జీవాల వివరాలు సేకరించాలని సూచించారు. పశుగణన ఆధారంగా ప్రభుత్వంవాటికి అవసరమైన నిధులను సమకూర్చ డంతో పాటు వ్యాధి నిరోధక టీకాలు నట్టలనివారణమందు లాంటివి సరఫరా చేస్తారని పేర్కొంటూ ఇంటికి వచ్చిన సిబ్బందికి స్పష్టమైన సమాచారం ఇచ్చి సహకరించాల న్నారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించిన 11మందిని ఎన్యూమరేటర్స్‌గా అధికారులు నియమించారన్నారు వీరిపై పర్యవేక్షకు లుగా మండల అధికారి డాక్టర్ డి.సృజన్ కుమార్ వ్యవహరిస్తారని పేర్కొన్నారు. మొవ్వలో పాడి రైతు మండవ వెంకట్రావు ఇంటి వద్ద ప్రచార పత్రికలను ఆవిష్కరించి కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారు. టీడీపీ నాయకులు తాతినేని పూర్ణచంద్రరావు, మండవశ్రీకృష్ణ, మండవ కోటేశ్వ రరావు, రావి పిచ్చేశ్వరరావు మండవ రత్నగిరిరావు, శీలం బాబురావు, మండవ భీమేశ్వరరావు, ఈడే నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సకాలంలో క్రీడాకారులకు ప్రోత్సాహకాలు

విశాలాంధ్ర- విజయవాడ స్పోర్ట్స్: పారా బీచ్ వాలీబాల్ ఇంటర్నేషనల్ క్రీడా కారులు ఏ.గణేష్, ఎమ్.వెంకటరమణలు విజయవాడలోని శాప్ కార్యాలయంలో శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల చైనాలో జరిగిన పారా బీచ్‌వాలీబాల్ వరల్డ్ ఛాంపియన్షిప్ పోటీల్లో సిల్వర్ మెడల్స్ గెలిచామని ఆయనకు వివరించారు. అలాగే తమకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రోత్సాహకాలు పెండింగ్‌లో ఉన్నాయని వివరిం చారు. శాప్ ఛైర్మన్ గారు మాట్లాడుతూ క్రీడాకారులకు ఇబ్బంది కలగకుండా రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకుంటుంద న్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పేరుతో శాప్ నిధులను దుర్వినియోగం చేయడం వల్లే ఇటువంటి సమస్యలు ఎదురవుతు న్నాయన్నారు. క్రీడాకారులెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, తక్షణమే వారికి ప్రోత్సాహకాలువిడుదలయ్యేలా చర్యలు తీసుకుం టానని హామీ ఇచ్చారు. పెండింగ్ ప్రోత్సాహకా లను వెంటనే విడుదల చేయాలని శాప్ అధికారులను కూడా ఆదేశించారు.

పేట డిపో కార్మికుల ధర్నా

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : స్థానిక ఆర్ టి సి డిపో అసిస్టెంట్ మేనేజర్ నియంత్రత్వ, నిరంకుశ, ఏకపక్ష ధోరణికి నిరసనగా మరియు ఉద్యోగస్తులను జంతువులతో పోలుస్తూ నోటికి వచ్చినట్లు దూషిస్తున్న విషయాలను నిరసిస్తూ ఆర్ టి సి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు డిపో గేట్ ఎదుట ధర్నా చేసారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డిపో అసిస్టెంట్ మేనేజర్ నియంత్రత్వ ధోరణిని తప్పు బట్టారు. ఈ విషయంలో డిపో మేనేజర్ వైఖరిని కూడా తప్పు బట్టారు. డిపో మేనేజర్ ఉదాసీనతగా వ్యవహారించటం, డిపోలో జరుగుతున్న అనేక అవినీతి అక్రమ ఆరోపణలను ఆయన దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ పట్టించు కోవటం లేదని విమర్శించారు. ఆర్ టి సి ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని, ఆసిస్టెంట్ మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు కల్యాణం కృష్ణారావు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పసుపులేటి శ్రీనివాస రావు, డిపో కార్యదర్శి ఆనంద్ మరియు డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జె . సాంబశివరావు,ఎస్ కే జిలాని మరియు అధిక సంఖ్యలో యూనియన్ సభ్యులు పాల్గొని తదుపరి విజయవాడ సెక్యూరిటీ విజిలెన్స్ అధికారికి డిపోలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై విచారణ జరిపి భాద్యులపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా వినతి పత్రం సమర్పించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్విజ్ పోటీలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ వి.ఎస్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శుక్ర వారం పొలిటికల్ సైన్స్ శాఖ ఆధ్వర్యంలో అధ్యా పకులు డాక్టర్ ఎం సుందర రావు ఆధ్వర్యంలో బీఏ విద్యార్థిని విద్యా ర్థులకు క్విజ్ అంశంలో పోటీలు నిర్వహించారు. నవంబర్ 26న భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం”ను పురస్కరించుకొని పిల్లలలో సామ ర్థ్యాన్ని పెంపొందింప చేయడానికి ఆబ్జెక్టు టైపుక్విజ్ నిర్వహించి విద్యార్థు లకు రాజ్యాంగ దినోత్సవం పై అవగాహన కల్పించారు. ఈ క్విజ్ కార్యక్ర మంలో పాల్గొన్నవిద్యార్థినీ విద్యార్థులకు ప్రధమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. అలాగే విద్యార్థులకు పోటీ పరీక్షల కొరకు ఏ విధంగా ప్రిపేర్ అవ్వాలో అవగాహన కల్పించారు. కళాశాల ఇన్‌ఛార్జిగా నున్న వైస్ ప్రిన్సిపాల్.కే.ఆర్.మంజుల, చరిత్ర ఎకనామిక్స్ అధ్యాపకులు కెప్టెన్ ఆర్ వెంకయ్య జి సురేష్ బాబు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర- అవనిగడ్డ: పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓట్లు నమోదు చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం అవనిగడ్డలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓట్ల నమోదు శిబిరం నిర్వహించారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకుల పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని కనపర్తి శ్రీనివాసరావు సందర్శించి నాయకులను ప్రత్యేకంగా అభినందించారు. శిబిరంలో పాల్గొని ఎమ్మెల్సీ ఓట్ల నమోదుకు వచ్చిన పట్టభద్రుల నుంచి ఓట్ల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్ల క్రితం డిగ్రీ పూర్తయిన వారు ఈ ఓటు హక్కు పొందవచ్చని తెలిపారు. అన్ని గ్రామాల్లో, మిగిలిన మండలాల్లో కూడా విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పెద్ద సంఖ్యలో ఎమ్మెల్సీ ఓట్ల నమోదు జరిగేలా కూటమి నాయకులు తమ వంతు బాధ్యత నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.
కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, టిడిపి తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, ఆసుపత్రి కమిటీ సభ్యురాలు బచ్చు కృష్ణకుమారి, బిజెపి నాయకులు శోభిల ఏడుకొండలు, దివిసీమ లలిత కళా సమితి కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, నాయకులు బచ్చు రఘునాథ్, కొట్టె విజయ్, తుంగల పాండురంగారావు, చెన్నగిరి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

పెడనలో మహిళా మార్ట్ ప్రారంభం

విశాలాంధ్ర-పెడన : మెప్మా ఆధ్వర్యంలో పెడన పురపాలక సంఘ కార్యాలయం ఆవరణలో డ్వాక్రా సంఘాల ద్వారా ఏర్పాటుచేసిన అర్బన్ మహిళా మార్కెట్(మెప్మా బజార్) ను సీనియర్ కౌన్సిలర్ కటకం. ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ మన్నెం. గోపాలరావు, శుక్రవారం ప్రారంభించారు. ఈ మెప్మా బజార్ స్టాల్స్ ను ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలు తాము చేసిన ఉత్పత్తులను ప్రదర్శించారు. అమ్మకాలు కూడా జరిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లా డుతూ భవిష్యత్తులో మహిళలు ఆర్థికంగా, పారిశ్రామికంగా ఎదిగేందుకు ఈ మెప్మా బజార్‌లు ఎంతగానో ఉపయోగపడతా యన్నారు. మెప్మా బజార్ల ద్వారా మహిళా సాధికారత సాధించ వచ్చున్నారు. పెడన పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల. శ్యామలయ్య, మాజీ వైస్ చైర్మన్ పూలబాబు, టీఎంసీ భోగేశ్వరరావు, సీఓ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.